

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ ప్రియాంక

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 26, మే 2024 16 పేజీలు



# రేపే ఎమ్మెల్సీ పోలింగ్

## ఉప ఎన్నికకు సర్వం సిద్ధం

- బ్యాలెట్ ద్వారా ఓటింగ్
- ఎన్నికల బరిలో 52మంది అభ్యర్థులు
- మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,61,806మంది ఓటర్లు
- 1,74,794 మంది మహిళా ఓటర్లు,, 2,87,007మంది పురుష ఓటర్లు
- ఉమ్మడి జిల్లాలో 23 మండలాల్లో 55 పోలింగ్ బూత్‌లు
- 1,23,504 మంది ఓటర్లు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

ఖమ్మం, వరంగల్,నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సర్వం సిద్ధం అయింది. కేవలం బ్యాలెట్ మాత్రమే పోలింగ్ జరగనుంది. ప్రధాన పార్టీల నుండి అభ్యర్దులు బీఆర్ఎస్ నుండి ఏనుగుల రాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ నుండి తీన్మార్ మల్లన్న, బీజేపి నుండి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ప్రధానంగా బరిలో ఉన్నారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో ఇక ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిర, వైరా, సత్తుపల్లి, పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట, ఇల్లందు నియోజకవర్గాల్లో పట్టభద్రులైన ఓటర్ల నుండి ఓట్లు పొందేందుకు అభ్యర్థులు వారి పార్టీల ముఖ్య నేతలు అంతా ఓటరు దేవుళ్లను కలిసే ప్రయత్నాల్లో ఉన్నారు. కొన్ని చోట్ల ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలు జరుగుతున్నాయన్న చర్చ జరుగుతోంది. కాగా రేపు జరిగే పోలింగ్‌లో ఎక్కడా ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేలా పోలీస్‌శాఖ 144 సెక్షన్ అమల్లో ఉంచింది. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని మద్యం దుకాణాలను మూసివేశారు. పలు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు నిఘా పటిష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

2వ పేజీలో...



# ఆపరేషన్ కగార్‌తో పరేషాన్

- -సత్ఫలితానిస్తున్న కగార్
- -వరుస ఎన్‌కౌంటర్లు
- -భారీ ఎత్తున లొంగుబాట్లు
- -నేడు ఛత్తీస్‌గఢ్ బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు
- -ధీటుగా ఎదుర్కొనేందులు భద్రతా బలగాలు సన్నద్ధం

**చర్ల ప్రభాతవార్త:**

దండకారణ్యంలో తుపాకీ మోతలతో దద్దరిల్లుతుంది. ఒక పక్క చర్చలకు సానుకూలమే అంటునే ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం మావోయిస్టులను మట్టు పెట్టేందుకు పెద్ద ఎత్తున ఆపరేషన్ కగార్ చేపట్టింది. మావోయిస్టుల నిర్మూలనే లక్షంగా సాగుతున్న ఆపరేషన్ కగార్ నాయకత్వం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తుంది. మూడు

2వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం



- -గన్ పౌడర్ ఫ్యాక్టరీలో పేలుడు
- -17 మంది దుర్మరణం
- -ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు
- -సహాయక చర్యలు

**చర్ల ప్రభాతవార్త:**

ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గడిచిన వారం రోజుల్లో ఇది రెండవ ప్రమాదం తునికాకు సేకరణనకు వెళ్లిన ఆదివాసీలు బొలెరో పికప్ వాహనం బోల్తా పడిన ఘటనలో 19 మంది చనిపోయిన ఘటన మరవక ముందే తాజాగా శనివారం ఉదయం మారో ఘోర ప్రమాదం జరిగింది. బెమెతారా జిల్లా బెర్లా బ్లాక్‌లోని

2వ పేజీలో...



# పొంచిన నకిలీ విత్తనాల బెడద

- అందరి దృష్టి వ్యవసాయ శాఖ మంత్రి ఇలాకావైపే
- సీజన్‌ను క్యాష్ చేసుకునేందుకు డీలర్లు సన్నాహాలు
- యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తే రైతుల గోసే
- తొలిదశలోనే కళ్ళెం వేయాల్సిందే

**ఖమ్మం ప్రభాతవార్త:**

ఆరుకాలం కష్టించిన రైతు కన్నీరు కారిస్తే అంతకన్న దైన్య పరిస్థితి మరొకటి ఉండదు. ఈ దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉన్నప్పుడే అన్ని రంగాలు ముందడుగులో పయనిస్తాయి. అటువంటి రైతాంగాన్ని జిల్లా యంత్రాంగం కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ఏర్పడింది. వ్యవసాయ సీజన్ రానే వచ్చేసింది. వీరితో పాటే నకిలీ విత్తనాల మాయగాళ్లు కూడా శనిపట్టినట్లు వెంటాడుతున్నారు. నకిలీ విత్తనాలు అంటగట్టి సొమ్ము చేసుకునేందుకు కొన్ని కంపెనీలు రంగంలోకి దిగి నకిలీ విత్తనాల ప్యాకెట్లు అమ్మకానికి సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు కొందరు మాయగాళ్లు లూజు సంచుల్లో విత్తనాలు రైతులకు అంటగట్టి జేబులు నింపుకునేందుకు సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా అధికార యంత్రాంగం తొలి దశలోనే పసిగట్టి వాటి మూలాలను తుంచి వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఖమ్మం జిల్లా అంటేనే అన్ని రంగాల్లో ముందుంటుంది. వ్యవసాయ రంగంలో ఖమ్మం జిల్లాకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడ రైతాంగం చైతన్యవంతమై రాజకీయంగా,



2వ పేజీలో...

# రేపే ఎమ్మెల్సీ పోలింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

2007,2009,2015,2021 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో ఏకపక్షంగా టీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయపరం పరను కొనసాగిస్తూ ప్రస్తుత ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున బరిలో ఉన్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని బరిలో నిలిపింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పరిధిలోని మొత్తం 12 జిల్లాలు, 34 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ఉప ఎన్ని క జరగుతోంది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 52 మంది అభ్యర్థులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో ఉన్నారు.

**- రేపు పోలింగ్‌కు సర్వం సిద్ధం -**

రేపు ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుంది. జూన్ 5న కౌంటింగ్ జరుగుతుంది. మొత్తం మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులైన ఓటర్లున్నారు. వీరిలో 1,74,794 మంది మహిళా ఓటర్లు 2,87,007 మంది పురుష ఓటర్లున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 12 జిల్లాల్లో ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా పట్టభద్రులైన ఓటర్లున్నారు. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో 23మండలాల్లోని 55పోలింగ్ బూతుల్లో 1,23,504 మంది ఓటర్లున్నారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 83,606 మంది ఓటర్లున్నారు. వీరిలో 33,085 మంది మహిళా పట్టభద్రులైన ఓటర్లు,50,517 మంది పురుష ఓటర్లున్నారు. నలుగురు థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. భద్రాద్రి జిల్లాలో మొత్తం 39085 మంది పట్టభద్రులైన ఓటర్లున్నారు. వీరిలో 17,412 మంది మహిళా ఓటర్లు, 22486 మంది పురుష ఓటర్లున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను గెలిపించుకుంటూ వస్తోంది. మొట్ట మొదటి సారిగా 2007లో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా కపిలవాయి దిలీప్‌కుమార్ విజయం సాధించారు. ఆ తర్వాత 2009లోనూ జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన కపిలవాయి దిలీప్‌కుమార్ రెండోసారి విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత స్వరాష్ట్రంలో తొలిసారిగా 2015లో జరిగిన ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయం సాధించారు. 2021లోనూ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెండోసారి విజయం సాధించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల జరుగుతోంది.

**- ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ వి.పి.గౌతమ్-**

వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికలను పురస్కరించుకుని ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేసి, పోలింగ్ సామాగ్రి రవాణాకు చర్యలు చేపట్టుతున్నందున ఆదివారం వాకర్స్, క్రీడాకారులు ఎవ్వరికి డిగ్రీ కళాశాల మైదానంలోకి అనుమతి లేదని కలెక్టర్ అన్నారు. ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలోకి వచ్చే వాకర్స్, క్రీడాకారులు ఆదివారం ప్రత్యామ్నాయంగా సర్దార్ పటేల్ స్టేడియంకి వెళ్లవల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల కోసం స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ తనిఖీ చేశారు. రూట్ల వారిగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఏర్పాటు చేసిన టేబుళ్లు, టేబుళ్లపై పోలింగ్ కేంద్రాల సంఖ్య, పోలింగ్ సిబ్బందికి చేపట్టాల్సిన వసతుల గురించి అధికారులకు సూచనలు చేశారు. రూట్ అధికారులు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయమే వచ్చేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది, పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లుటకు బస్సులు జిపిఎస్ ట్రాక్ సిస్టంతో సిద్ధం చేసి సమయానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరేలా చర్యలు చేపట్టాలన్నారు.బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కార్యచరణ చేయాలన్నారు. జంబో బాక్సులకు క్లాత్ కవర్‌లు సిద్ధం చేయాలన్నారు. జంబో బాక్సులు పోలింగ్ సామాగ్రి రవాణాకై హమాలీలు ఏర్పాటు చేయాలన్నారు. సెక్టార్ అధికారుల వాహనాలు జిపిఎస్ సిస్టంతో సిద్ధం చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సుల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ర్యూట్ మ్యాప్‌ను పోలీస్‌శాఖకు షేర్ చేసి, భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలింగ్ పిదప ఎన్నికల సామాగ్రి చేరే వరకు భద్రతకు ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్‌రూంను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సుల రవాణాకు భద్రతా పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షసూచన దృష్ట్యా సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలక్ట్రోరల్ మార్క్ కాఫీ సిద్ధం చేయాలన్నారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. సెక్టార్ అధికారులక 15 వాహనాలు, బ్యాలెట్ బాక్సులు రవాణాకి 30బస్సులు జిపిఎస్ ట్రాకింగ్ పరికరంతో సిద్ధం చేయాలన్నారు.

# పొంచిన నకిలీ విత్తనాల బెడద

**(మొదటి పేజీ తరువాయి..)**

ముడుచుకుపోవడం,కాండం ఎత్తుగా ఎదగకపోవడం, కాసిన కాయ మెలికతిరిగి తాలుగా మారిపోవడం వంటి లక్షణాలు కలిగి రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. పత్తి, పెసర్లు, వరి ఇలా ఒకటేమిటి అన్ని రకాలు నకిలీ మయం అవుతున్నాయి.

**- వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాలో ఈసారి నకిలీల బెడద ఎండబోతుంది-**

స్వయంగా రైతైనా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన సొంత జిల్లాలో ఈసారి నకిలీ విత్తనాల బెడద ఎలా ఉండబోతుందోనన్నా ఆత్రుత ప్రతి ఒక్కరిలో ఉండటం సహజం. గత అనేక దశాబ్దాలుగా వ్యవసాయ సీజన్‌ను పరిశీలిస్తే ఒక సంవత్సరం రైతుకు అనుకూలంగా పంట దిగుబడి ఉంటు ఉండగా, మరో సంవత్సరం ఏదో రూపంలో నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. తెలిసి తెలియక కొందరు బ్రోకర్లు చెప్పిన మాటలకు నమ్మి, ఆకర్షణీయమైన రంగు ప్యాకెట్లు కొత్త రకం వంగడాలను నమ్మి అనేక మంది రైతులు నష్టాన్నిచవి చూడాల్సి వచ్చింది. రాష్ట్రం మొత్తం ఎలా ఉన్నా ఈ సారి మాత్రం రాష్ట్రం ఖమ్మం జిల్లా వైపు చూసే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. ఏ మాత్రం తేడా కొట్టిన దాని ప్రభావం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పడి ఖమ్మం జిల్లా ఖ్యాతి వీధిన పడే పరిస్థితి ఉంటుంది.ఆసెంబ్లీలో ఎక్కువగా వ్యవసాయంపై ఫోకస్ ఉంటుంది. ఏ ఎమ్మెల్యే మాట్లాడాలన్నా వ్యవసాయం ప్రస్థావన తర్వాతే మరోకటి ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ సారీ సీజన్ ఎలా ఉంటుందో కొంత కాలం గడిస్తే తప్ప అంచనా వేయలేం. వర్షాలు సమృద్ధిగా కురిసి నకిలీ విత్తనాల బెడద లేకుండా కాపాడుకోగల్గితే కొంతలో కొంతైనా ఆ తీవ్రత నుంచి బయటపడే అవకాశాలు ఉంటాయి. ఖమ్మం జిల్లా అధికార యంత్రాంగాన్ని గాడిలో పెట్టకుండా ఇతర రంగాలపై ఎక్కువ దృష్టి కేంద్రికరించి సీజన్ గడిచిపోయాక అధికారులపై కన్నెర్ర చేస్తే చేతులు కాలాకా ఆకులు పట్టుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతాయి. గ్రామాల వారీగా, మండలాల వారీగా జిల్లాను జల్లెడ పట్టాలి. అణువణువు ప్రతి షాప్‌ను ప్రతి అమ్మకం దారుని కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలి.చేయి తడిపే దొరణి ఉంటే మాత్రం తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. పత్రికలు వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తుంటాయి. వారిచ్చే కథనాలను పరిగణలోకి తీసుకొని జిల్లా అధికారులను టీమ్‌లుగా ఏర్పాటు చేసి సీజన్ ముగిసే వరకు అప్రమత్తం చేయకుంటే జిల్లా ఖ్యాతి రాష్ట్ర నడిబొడ్డులో నిలువునా నిలబడాల్సిన పరిస్థితులు రావచ్చు.

**- నకిలీల బెడద ఎక్కడ ఉంటుంది -**

నకిలీ విత్తనాల బెడద ఎక్కడ ఉంటుందో ఆ సమాచారం రైతుల కంటే వ్యవసాయశాఖ అధికారులకే ఎక్కువ తెలుసు.నకిలీలు రంగ ప్రవేశం చేయాలన్నా...? ఆ నకిలీల మాటున నాలుగు పైసలు పోగేసుకోవాలన్నా...? వాటి మూలాలు అధికారులకు బాగా తెలుసు. జిల్లాలోకి నకిలీ విత్తనాలు వస్తున్నాయంటే వాటికి సంబంధించిన సమాచారం ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయశాఖ అధికారులకు వారి సిబ్బందికి తెలియకుండా వచ్చే పరిస్థితులు లేనే లేవు. డీలర్లు, కంపెనీలు, ఏజెన్సీలు పథకం ప్రకారం గ్రామాలను ఒక జోన్‌గా ఏర్పాటు చేసుకొని తొలి దశలో గిరిజనులు ఇతర సూదూర ప్రాంతాల గ్రామాలను ఎంపిక చేసుకొని వారి వ్యాపారాన్ని విస్తృతం చేసేందుకు సిద్ధమవుతుంటారు. ఖమ్మం కేంద్రంగా వారి వ్యవహారం కొనసాగిస్తూ గ్రామీణ మండల ప్రాంతాలకు విస్తరిస్తూ గుట్టు చప్పుడుగా అమ్మకాలు చేపడుతుంటారు. గతంలో నకిలీ విత్తనాల వ్యవహారంలో వ్యవసాయ శాఖ అధికారులే దగ్గర ఉండి ఆయా డీలర్లతో కుమ్మకై వంద ప్యాకెట్లకు ఒక రేటు, పది కేజీలకు మరో రేటు, క్వింటాల వారీగా మరో రేటు విధించి పర్సెంటేజ్ రూపంలో సొమ్ము చేసుకున్న సందర్భాలు కూడా వెలుగులోకి వచ్చాయి. అధికారులు, పోలీసులు, ఇతర శాఖల అధికారులను ఒక టీమ్‌గా ఏర్పాటు చేసి ఈ నకిలీల బెడద అరికట్టేందుకు మానిటరింగ్ చేస్తుంటారు. దొరికితే దొంగ లేకుంటే దొర అన్న సామెత గుర్తుకు రాక మానదు. ఒక షాపులో పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు గుర్తిస్తే లేదా గ్రామీణ ప్రాంతాల్లో అమాయక రైతులకు లూజ్ సంచుల్లో లేదా అనుమతి లేని విత్తనాల ప్యాకెట్లను విక్రయిస్తున్న సందర్భంలో దొరికితే సంబంధిత వ్యక్తులపైన కంపెనీల పైన కేసులు నమోదు చేస్తున్నారే తప్ప ఆ విత్తనాలు జిల్లాలోకి రావడానికి వారికి సహకరించే అధికారులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు. అధికారులపై తప్పుడు మార్గాలు అన్వేషించి క్షేత్ర స్థాయి అధికారుల వ్యవహార శైలిపై కూడా నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది. మండల ప్రాంతాల్లోనూ, సిటీ ప్రాంతాల్లో గుట్టు చప్పుడుగా కొన్ని రూమ్‌లను అద్దెకు తీసుకొని లేదా సొంత గృహాల్లోనే అడ్డాలుగా ఏర్పాటు చేసుకొని మరికొందరు జనసంచారం అంతగా లేని గృహాలను అడ్డాలుగా ఏర్పా టు చేసుకొని అక్కడ నుంచి ద్విచక్రవాహనాలు ఆటోలు, ఇతర వాహనాలపై నకిలి విత్తనాలను తరలిస్తూ సొమ్ము చేసుకునేందుకు కొందరు కేటుగాళ్లు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి వ్యవహారాలపై అధికారులు పూర్తి స్థాయిలో నిఘా ఉంచి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వర్షాలు కురిసిన, కురవకపోయిన రైతులు మాత్రం విత్తనాల కోసం ముందుగానే సిద్ధమై విత్తనాలు కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉంటారు. అటువంటి రైతులకు ఏ విత్తనమైతే బాగుంటుందో ముందుగానే ప్రచారం చేయాల్సి ఉంది.

**-లైసెన్సు విత్తనాల మాటున నకిలీల బెడద -**

ఖమ్మం కేంద్రంగా కొందరు డీలర్లు లైసెన్సులు పొంది కంపెనీలకు చెందిన విత్తనాలను ముందు వరుసలో ఉంచి ఇష్టారీతిన ధరలు పెంచి రైతులకు అంటకడుతుంటారు. ఆ విత్తనాలు కొనుగోలు చేయలేక ఇంత డబ్బు చెల్లించలేక ఇబ్బందులు పడే రైతులకు ఆయా డీలర్లే ప్రత్యామ్నయ విత్తనాలను చూపి ధర తక్కువగా ఉంటుందని ఆ రకం ఈ రకం ఒక్కటేనని నమ్మబలికి నకిలీ విత్తనాలను అంటగడతారు. కావాల్సిన రైతుకు క్షణాల్లో నకిలీ విత్తనాల ప్యాకెట్లను తీసుకువచ్చి వారి చేతిలో పెడుతుంటారు. కొందరు ఆయా షాపుల్లోనే వెనుక బాగాల్లో బస్తాలలో లేదా అట్ట పెట్టెలలో కన్పించకుండా దాచిపెట్టి ఆసలు విత్తనాలకు బదులు నకిలీ విత్తనాలు అమాయక రైతుల చేతుల్లో పెట్టి సొమ్ము చేసుకుంటున్న కేటుగాళ్లు ఎక్కువగా ఉన్నారు. వీరికి రాజకీయ నాయకుల అండదండలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆశీస్సులు మెండుగా ఉంటాయి. స్వతాహాగా కొందరు డీలర్లు రైతులుగా చెలామణి అవుతూ నాలుగురాళ్లు పోగేసుకునేందుకు షాపులను ఏర్పాటు చేసుకొని విత్తనాలు అమ్మకానికి పెడుతుంటారు. కేవలం రెండు నెలల వ్యవదిలోనే లక్షలకు లక్షలు సంపాదిస్తుంటారు. ప్యాకెట్‌పై ఉన్న ధర కంటే అమ్మకంలో తగ్గించి అమ్మకాలు చేయాల్సిఉంటుంది. కానీ ప్యాకెట్‌పై ధర ఎంతుంటే అంత లెక్క కట్టి వాటికి జిఎస్టీ జోడించి పెద్ద మొత్తంలో అమాయక రైతుల నుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడుతుంటారు. గాంధీచౌక్ ప్రాంతంలో దోపిడి మరింత పెరిగిపోతూ ఉంది.మండల కేంద్రాల్లో కొందరు అమ్మకం దార్లు వారికి ఉన్న పాత కష్టమర్లను ఆకర్షిస్తూ ముందుగానే ఫోన్‌లు చేస్తూ ఆకర్షిస్తుంటారు. ఖమ్మంలో ఉన్న కొందరు విత్తన డీలర్లు రైతులకు ముందస్తు సమాచారం అందించి రెండు మూడు రకాల విత్తనాలను అంటగడుతూ కొంత మేర అప్పుపెడుతున్నట్లు నమ్మబలికి ఒకటికి రెండింతలు డబ్బులు వసూళ్లు చేస్తుంటారు. షేటు చాలా మంచివాడని నన్ను గుర్తు పట్టి నాకు బాకీ రూపంలో విత్తనాలు అందిస్తున్నారని పంట పండాక చెల్లిస్తామని లేదా నెలరోజుల్లో డబ్బులు చేతులు తిరిగాక చెల్లిస్తామని మాట రూపంలో బేరం కుదుర్చుకొని అమాయక రైతులను తమ వైపు తిప్పుకుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జారీ చేసిన బిల్లులు, రైతులకు ఇవ్వకుండా స్వతహాగా ఆయా షాపుల నిర్వాహకులు తయారు చేసుకున్న బిల్లులను రైతులకు ఇస్తున్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి దశలోనే వ్యవసాయ సీజన్ రావడం ఒక కత్తిమీద సాములా మారిందనే చెప్పుకోవాలి ఒక వైపు రైతు రుణమాఫి హడాహుడిలో రైతులు అధికారులు ఉంటారు. మరోవైపు నకిలీ రాయుళ్లు వారి పనిలో నిమగ్నమై ఉంటారు. చేతులు కాలకముందే జిల్లా అధికార యంత్రాంగం నకీలలకు తొలి దశలోనే నిఘా ఉంచి కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిధిలోని బోర్సీ గ్రామంలో ఉన్న గన్‌పౌడర్ తయారీ పరిశ్రమలో ప్రమాదవశాత్తూ భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 17 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో బిల్డింగ్ మొత్తం ఒక్క సారిగా కుప్పకూలింది. దీంతో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు చాలా మంది వరకు భవన శిధిలాల కింద చిక్కుకున్నారు. ఫ్యాక్టరీలో పేలుడు శబ్ధం వినిగానే ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైయ్యారు. ఘటనపై వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శిధిలాల క్రింద చిక్కుకున్న వారి కోసం యుద్ధ ప్రాతిపధికపైన సహాయక చర్యలు చేపట్టారు. సహాయక చర్యలు చేపడుతున్న కొద్ది ఒక్కొక్క మృతదేహం లభ్యమైంది. ఈ పేలుడు ఘటనలో 17 మృతదేహాలను శిధిలాల నుంచి బయటికి తీసారు. అనంతరం అంబులెన్స్ సహయంతో పోస్టు మార్టానికి పంపించారు. గాయాలపాలైన పలువురుని వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పెలుడు సంభ వించడానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. గన్ ఫౌడర్ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడు ఘటనపై ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఆపరేషన్ కగార్‌తో పరేషాన్

**(మొదటి పేజీ తరువాయి..)**

సంవత్సరాలలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రకటన ఆదిశగా సాగుతున్న పోరులో అంతిమంగా విజయం సాధిస్తారా లేక చర్చల మాటున మావోయిస్టులను మట్టుపెడుతారా అన్న సందేహం వ్యక్తం అవుతుంది.

**-ఆపరేషన్ కగార్**

మావోయిస్టు ఉద్యమాన్ని నిర్ములించే క్రమంలో ఆపరేషన్ కగార్‌ను చేపట్టాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందులో భాగంగా దండకారణ్యంలో పెద్ద ఎత్తున బలగాలు కూబింగ్ చేపడుతున్నాయి. ఈ క్రమంలో నిత్యం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నిత్యం ఎన్ కౌంటర్‌లు జరుగుతున్నాయి. గడిచిన మూడు నెలల వ్యవధిలో సుమారు రెండు వందల మందికి పైగా మావోయిస్టు మరణించిగా వివిధ ప్రాంతాలలో సుమారు మూడు వందల మంది వరుకు మావోయిస్టులు లొంగిపొయారు. పోలీసులు అరెస్టు చేసిన వారు రెండు వందల వరకు ఉంటారు. ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయిన ఘటనలు లేవు. మావోయిస్టులు ఉద్యమంలో ఉంటే చనిపొతామనే భయంతో కొందరు లొంగిపొతుండగా ఎన్ కౌంటర్లలో మరికొందరు మృత్యువాత పడుతున్నారు.

**-నేడు ఛత్తీస్‌ఘఢ్ బంద్**

ఛత్తీస్‌ఘఢ్ ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని భూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని అడవుల నుండి ఆదివాసీలను వెళ్ల గొట్టే చర్యలను ఉపక్రమించుకోవాలని డ్రోన్ దాడులను నిలిపి వేయాలని కోరుతూ ఆదివారం ఛత్తీస్‌ఘఢ్ బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ఛత్తీస్‌ఘఢ్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు నిరసనగా ఈ బంద్‌కు పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 18 ఫేక్ ఎన్ కౌంటర్లు జరిగాయని దీని వలన ఎందరో ఆదివాసీలు మృతి చెందారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని కోరుతూ ఈ బంద్‌ను విజయవంతం చెయ్యాలని కోరారు. మావోయిస్టులు ఇచ్చిన బంద్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు ఛత్తీస్‌ఘఢ్ ప్రభుత్వం భద్రతా బలగాలు సన్నద్ధం అయ్యాయి. మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణఖేడ్, బీజా జాపూర్, సుకుమా, దంతెవాడ జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులకు ప్రభుత్వం అలెరట్ట చేసింది. బంద్ నేపథ్యంలో ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా నిఘాను కట్టుదిట్టం చేసింది. సరిహద్దు ప్రాంతాలలో ముమ్మర నిఘా ఏర్పాటు చేసారు. మావోయిస్టుల బంద్ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు సైతం సన్నద్ధం అయ్యారు. సరిహద్దు గ్రామాలతోపాటు బేస్ క్యాంపు సిబ్బంది అప్రమత్తం చేసారు. అనుమానితులపై నిఘా పెంచారు. ఛత్తీస్‌ఘఢ్‌తో పాటు తెలంగాణ పోలీసులు సైతం మావోయిస్టుల బంద్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు సన్నద్ధం అయ్యారు.

**-బీజాపూర్ జిల్లాలో 33 మంది మావోయిస్టులు లొంగుబాటు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్**

ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో ఎస్పీ జితేంద్ర యాదవ్ ఎదుట శనివారం ముప్పై మూడు మంది మావోయిస్టులు లొంగిపొయారు. వీరందరూ మావోయిస్టు ఉద్యమంలో ఎంతో కాలంగా పనిచేస్తున్నారు. లొంగి పొయిన మావోయిస్టులలో ఐదుగురిపై ఐదు లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

లొంగిపొయిన మావోయిస్టులకు తక్షణ సాయం క్రింద రూ.25వేల నగదును అందజేసారు. వారి మెరుగైన జీవనానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ఇప్పటి వరకు నూట ఎనబై మందిని అరెస్టు చేసామని, రెండు వందలకు పైగా మావోయిస్టులు లొంగిపోయినట్లు ఆయన వెల్లడించారు.




# కమనీయం ... రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు.



కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## జీలుగు విత్తనాలు సిద్ధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలంలోని పీఏసీఎస్ దుమ్ముగూడెంలో జీలుగు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని దుమ్ముగూడెం ఏవో కే.నవీన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో రైతులకు తెలిపారు. సబ్సీడీపై జీలుగు విత్తనాలు కావాల్సిన వారు రైతులు తమ పట్టా పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ తీసుకుని ఏఈవోల దగ్గర కూపన్ పొందాలని, అట్టి కూపన్‌లను తీసుకుని దుమ్ముగూడెం పీఏసీఎస్ కార్యాలయానికి వెళితే అక్కడ జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. జీలుగు విత్తనాలు అసలు ధర కేజీ రూ.93లు కాగా, ప్రభుత్వం 55.80ల సబ్సడీతో రూ.37.20 పైసలకు రైతులకు అందించేందుకు ప్రభుత్వం పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఉంచిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 30 కేజీల బస్తా జీలుగు విత్తనాలు 1116లకు సొసైటీ సొసైటీకార్యాలయంలో విక్రయిస్తున్నట్లు ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమ ప్రభుత్వ గ్రావెల్ తవ్వకాలు నిలిపివేయాలి

**-సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి గ్రామం వద్ద ప్రభుత్వ గుట్టను అక్రమంగా తవ్వి గ్రావెన్‌ను తరలిస్తున్న వారికి అడ్డుకట్ట వేయాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ నాయకులు కొండా చరణ్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని దుమ్ముగూడెం గిర్దావర్ ఆదినారాయణకు శనివారం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. పేదవాడికి అవసరాల కోసం తట్టెడు గ్రావెల్ తరలిస్తుంటే అడ్డుకునే అధికారులు అక్రమంగా ప్రభుత్వ గుట్టను తవ్వి గ్రావెల్ తరలిస్తున్న అక్రమార్కులపై అధికారులు కట్టిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు దాసరి సాయన్న, బాబురావు, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భద్రాద్రి వాసి మృతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



మేడ్చల్ పోలీసు స్టేషన్ పరిధిలోని హైద్రాబాద్‌లోని ఐఆర్ఆర్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ మూడవ వీధికు చెందిన బొడ్డోజు పూజిత్‌రామ్ (16) మృతిచెందాడు. మేడ్చల్ నుంచి శామీర్‌పేట వెళ్తున్న దారిలో తన తండ్రితో ప్రయాణిస్తున్న బాలుడు పూజిత్‌రామ్ వామిటింగ్ చేసుకోవడానికి కారును పక్కన ఆపారు. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన లారీ బాలుడును ఢీ కొట్టడంతో ఈ ప్రమాదంలో పూజిత్‌రామ్ అక్కడిక్కడే మృతిచెందాడు. బాలుడి తండ్రి గోపినాథ్ సారపాకలోని బీపీఎల్‌లో ఎంప్లాయిగా పనిచేస్తున్నారు. దీంతో వెంకటేశ్వర కాలనీలో విషాధ చాయలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం భద్రాచలం ఎమ్మెల్యే ప్రచారం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*



ఈ నెల 27వ తేదీన జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కోయనర్సాపురం గ్రామంలో గ్రామాన్ని సందర్శించి పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పార్టీ శ్రేణులు కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**-సీపీయం, కాంగ్రెస్ నాయకుల ఉమ్మడి సమావేశం**

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ గెలుపు కోసం శనివారం ములకపాడు గ్రామం వద్ద ఉన్న సీపీయం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, సీపీయం పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజా గొంతుకగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీన జరిగే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఇరు పార్టీ నాయకుల సమన్వయంతో పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు అధిక శాతం ఓట్లు వేసి గెలిపించేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వీరమాచినేని వినీల్, సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, శీరపు అప్పలరెడ్డి, నాటరాజస్వామి, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, చిన్నారావు, చంద్రశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్వతంత్ర్య అభ్యర్థి రమేష్ గెలుపు కోసం ప్రచారం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త:*

ఈ నెల 27న జరిగే ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రముఖ కళాకారుడు జల్లారపు రమేష్ గెలుపు కోసం దుమ్ముగూడెం మండలం, ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామంలో శనివారం ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎన్నికల ప్రచారం చివరి రోజున వెంకటాపురం మండలంలో విస్తృతంగా పర్యటించి జెల్లారపు రమేష్ క్రమ సంఖ్య 31పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను ఆయన అభ్యర్థిరించారు. విద్యావంతుడైన జెల్లారపు రమేష్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశాడు.

## రేపటి నుంచి జీలుగు విత్తనాలు పంపిణీ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో జీలుగులు కొనుగోలు చేయాలని సొసైటీ కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జీలుగులు కావాల్సిన రైతుల తమ ఆధార్ కార్డు, భూమి పత్రాలతో వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి వారి దగ్గర టోకెన్ తీసుకుని సొసైటీ బూర్గంపహాడ్ నందు టోకెన్ సమర్పించి జీలుగు బస్తాలను కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వేడుకలకు ముస్తాబవుతున్న కట్ట మైసమ్మ గుడి

**-26వ తేదీన రంగ రంగ వైభవంగా బోనాల జాతర**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండంలోని సారపాక సుందరయ్య కాలనీలో కొలువై ఉన్నటువంటి శ్రీకట్టమైసమ్మ తల్లి తృతీయ సంవత్సర ఉత్సవాలు ఈ నెల 26వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు గాను ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తున్నారు. సుందరయ్య కాలనీ ఏర్పడక ముందు నుండే కట్ట మైసమ్మ తల్లి ఇక్కడ కొలువై ఉందని కట్ట మైసమ్మ తల్లి వల్లే సుందరయ్య కాలనీలో ఎంతో అభివృద్ధి చెందిందని అందుకు గాను కట్ట మైసమ్మ తల్లి జాతరను సుందరయ్య కాలనీ వాసులు ఘనంగా నిర్వహిస్తున్నారని ఆలయ కమిటీ తెలియజేశారు. ఈ నెల 26వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఘనంగా పూజలు నిర్వహించి బోనాలతో అమ్మవారిని సంతృప్తి పరిచి అమ్మవారి కటాక్షాలు అందరూ పొందాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ తెలియజేశారు. అదేవిధంగా 26వ తేదీన మధ్యాహ్నాం కట్టమైసమ్మ తల్లి జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందించడం జరగుతుందని అందుకు గాను కట్ట మైసమ్మ తల్లి జాతరకు అందరూ విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ తెలియజేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి పట్టభద్రులు పట్టం కట్టండి

**-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి**

**రమణారెడ్డిబూర్గంపహాడ్, ప్రభాతవార్త**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున బరిలోకి దిగుతున్న ఉన్నత విద్యావంతు డు, యువకుడు ప్రజా సమస్యలపై గళమెత్తే బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి పట్టభద్రులు తొలి ప్రాధాన్యత ఓటును సీరియన్ నెంబర్ 3 వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా నెలకొన్న తాగునీటి సమస్యలపై గత ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుతో పాటు నిరుద్యోగ యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, జాబ్ క్యాలెండర్, విద్యార్థినిలకు స్కూటీలు, రూ.5లక్షల వరకు క్రెడిట్ కార్డులు, రూ.2లక్షల సర్కారు కొలువులు ఇలా ప్రతీ హామీ అమలుపై మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కొట్లాడాలన్న ప్రశ్నించాలన్న కాంగ్రెస్ సర్కార్‌కు కొమ్ము కాసే తీన్మార్ మలన్నలకు లాంటి నాయకులను కాకుండా ప్రజా సేవ చేయడం కోసం లక్షల రూపాయల కొలువును వదిలేసి వచ్చిన రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

# సామేలుకు సిపిఐ ఘన నివాళి



బోనకల్, మే 25, ప్రభాతవార్త

మండలంలోని కలకోట గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్తల యంగల సామేలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆయన సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, బెజవాడ, తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, తూము రోశన్ కుమార్‌లు సామేలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుదిశ్వాస విడిచే వరకు సామేలు నిబద్ధతతో కమ్యూనిస్టు పార్టీలోనే పని చేశాడని అన్నారు. నీతి, నిజాయితీ మారుపేరు సామేలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతల చెర్వు కోటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, కోట రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు బంధం శ్రీనివాసరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా బొమ్మినేని కొండలరావు, సిపిఐ నాయకులు పావులూరి మల్లిఖార్జున రావు, దూసరి గోపాలరావు, షేక్ రహీం, యంగల పెద్ద రమేష్, మాతంగి శ్రీనివాసరావు, బలుగూరి అచ్చయ్య, తోటపల్లి ఆనందరావు, బుర్రి నాగేశ్వరరావు, గుడిదే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తమ్మారపు బ్రహ్మం, యంగల అమరయ్య, యంగల దయామణి, పారా రామ్మోహన్‌రావు, పారా రమాదేవి, ఎంఆర్‌పిఎస్ నాయకులు కోట హన్మంతరావు, తాటికొండ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామికి జలాభిషేకం



మధిరరూరల్, మే 25, ప్రభాతవార్త:

మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ మాల దీక్షాదారులు శనివారం గురుస్వామి మల్లవరపు వాసుస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. హైస్కూల్ దగ్గరి నుంచి దేవస్థానం వరకు జలబిందెలు తీసుకొని ప్రదర్శనగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వాసుస్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎక్కడా లేనివిధంగా మడుపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు.

## నర్సింహారావుకు నివాళులర్పించిన టీడీపీ నాయకులు



మధిరరూరల్, మే 25, ప్రభాతవార్త:

మధిరకు చెందిన రిటైర్డ్ టీచర్ పంగా నర్సింహారావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన దశదినకర్మ శనివారం జరిగింది. నర్సింహారావు చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ నర్సింహారావు తన వృత్తి పరంగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు మైనేని జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌లో అర్హత సాధించిన తేజశ్రీకి సన్మానం

మధిరరూరల్, మే 25, ప్రభాతవార్త:



మాటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న మాటూరుపేట గ్రామానికి చెందిన ముదిగొండ తేజశ్రీ ఎన్ఎంఎంఎస్‌లో అర్హత సాధించింది. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన తేజశ్రీని పూలమాలలు, శాలువాలతో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, చిలివేరు బుచ్చిరామయ్య, ధనిశెట్టి భాస్కర్‌రావు, ధనిశెట్టి బుజ్జి, బోజెడ్ల కోటయ్య, ధనిశెట్టి మురళి, చిలివేరు శాంతయ్య, శీలం దుర్గారెడ్డి, లంకా రామారావు, రెంటపల్లి కోటయ్య, తమ్మిశ్శ కొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఎన్నికల పోలింగ్ స్టేషన్ పరిశీలించిన అధికారులు



బోనకల్, మే 25, ప్రభాతవార్త

సోమవారం జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు సిబ్బందికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు, కనీస వసతులు కల్పించే విధంగా, ఓటర్లకు ఎటువంటి సమస్య లేకుండా తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ఉండేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ లాకావత్ రాజు, గిర్దావర్ గుగులోత్ లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది నాగరాజు తదితరులు ఉన్నారు.

## విత్తనాల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు పాటించాలి



మధిరరూరల్, మే 25, ప్రభాతవార్త:

విత్తనాల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి డీఎన్‌కే.శ్రీనివాసరావు సూచించారు. శనివారం మండల పరిధిలోని మధిర, దిడుగుపాడు, దేశినేనిపాలెం, జాలిముడి, దెందుకూరు, మడుపల్లి, అల్లీనగరం, మునగాల, నాగవరప్పాడు, సిద్దినేనిగూడెం గ్రామాల్లో జరిగిన రైతు అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని తద్వారా భవిష్యత్‌లో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చునని సూచించారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుంచి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దన్నారు. బీటీ-3పేరుతో చెలామణి అవుతున్న హెచ్‌టీ పత్తి విత్తనాలకు జీఈఏసీ అనుమతి లేనందున ఈరకం విత్తనాలను కొనడం, అమ్మడం, సాగుచేయడం నేరమని పేర్కొన్నారు. ఈ సదస్సుల్లో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండండి



బోనకల్, మే 25, ప్రభాతవార్త

ఖరీఫ్ పంట సాగులో నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బానోతు భరత్ నాయక్ అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో తూము రోశయ్య అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశంలో వారు ప్రసంగించారు. అనేక కంపెనీలు రైతులను మోసం చేసేందుకు దళారులతో విత్తనాలు అమ్మిస్తుందన్నారు. దీనిపై అధికారులు నిరంతరం దృష్టి సారించి నకిలీ విత్తన దళారీలపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం కావాలని తెలిపారు. విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం నుండి రైతులకు అవసరమైన విత్తనాలు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం ఆర్గనైజర్ కార్యదర్శి జక్కుల రామారావు, పారుపల్లి నర్సరఆవు, మాతంగి శ్రీనివాసరావు, కొంగర భాస్కర్‌రావు, పవన్ కుమార్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నకు ఓటు వేయడం ద్వారా విద్యావంతుల సమస్యలకు పరిష్కారం

బోనకల్, మే 25, ప్రభాతవార్త



పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ జిల్లా బాధ్యులు యంగల అమరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మల్లన్నకు ఓటు వేయడం ద్వారా మేధావులైన మానవ వనరులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం చేసి వారి సమస్యలను పెద్దల సభలో ప్రస్తావించి పరిష్కారం చేయగలరని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఉన్నత చదువులు చదివిన 35 సంవత్సరాలు దాటిన నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడించన్నారు. తద్వారా వయో పరిమితం దాటి ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్లకు అనర్హులయ్యారన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, దీర్ఘకాలికంగా కట్టే ప్రాజెక్టులను స్వల్ప కాలంలో కట్టి కాళేశ్వరం కుంగి పోవడానికి కారకులయ్యారని కాగ్ నివేదికలను సైతం పెడచెవిన పెట్టారని, ఆర్థిక దోపిడికి పాల్పడ్డారని అన్నారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయడం ద్వారా చట్టసభల్లో విద్యావంతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.

## బదిలీపై వెళ్తున్న బాజీబాబాకు సన్మానం

ఎర్రుపాలెం, మే 25, ప్రభాతవార్త:



మధిర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ డిపార్టుమెంట్(ఐపీవో) వేము బాజీబాబాకు సహచర ఉద్యోగులు వీడ్కోలు పలికారు. శనివారం ఎర్రుపాలెం సబ్‌పోస్టాఫీసు నందు జరిగిన కార్యక్రమంలో బాజీబాబాను పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సేవా సిబ్బంది ఎస్.రామకృష్ణారెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సంజన, శ్రావణి, గోపిరెడ్డి, వెంకయ్య పాల్గొన్నారు.

## మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



*పాల్వంచ టౌన్, మే 25 - ప్రభాతవార్త:*
పాల్వంచలోని నటరాజ్ సెంటర్, మార్కెట్ ఏరియాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు, డాక్టర్లను, ఈ సేవా కేంద్రంలో ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎడవల్లి కృష్ణ, నూకల రంగారావు, ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబు, పూర్ణచందర్‌రావు, జమ్ముల సీతారాంరెడ్డి, కాల్వ భాస్కర్‌రావు, చింతా నాగరాజు, కామరాజు, విజయ్, భట్టు మురళీ నాయక్, సురేష్, నల్లమల్ల సత్యం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై స్పందించి వ్యక్తి తీన్మార్ మల్లన్న

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ, మే 25 - ప్రభాతవార్త:*
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై స్పందించే వ్యక్తి తీన్మార్ మల్లన్న అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ, సీపీఎం, టీజేఎస్ మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కాంగ్రెస్, మిత్రపక్షాల నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కలెక్టరేట్ ఎదుట విధులకు వెళ్తున్న ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, బరపటి వాసుదేవరావు, కోనేరు సత్యనారాయణ, తోట దేవీప్రసన్న, జమ్ముల సీతారాంరెడ్డి,తుమ్మల శివారెడినడ, సాదం రామకృష్ణ, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కర్‌రావు, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారీ, బత్తుల వెంకటేశ్వరరావు, శనగ రాంచందర్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతుతో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం: కొత్వాల



*పాల్వంచ అర్బన్, మే 25 - ప్రభాతవార్త:*
గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు లభిస్తుందని, ఆయన గెలుపు ఖాయం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం పాల్వంచ పట్టనంలోని మార్కెట్ ఏరియాలో ఉన్న వ్యాపార సముదాయంలో, పట్టణంలోని ప్రముఖులు, అటవీశాఖ అధికారులు, డాక్టర్లు, రిటైర్‌నడ ఉద్యోగులు అందరినీ కలిసి ప్రచారం చేశారు. జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, ఎల్‌డీఎం కన్వీనర్ బద్ది కిషోర్, సీపీఎం పట్టణ కార్యదర్శి దొడ్డా రవి, టీజేఎస్ నాయకులు దేవదానం, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్‌కే ఆచార్యులు, మధు, భూక్యా గిరి ప్రసాద్, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, వెంకటాచారీలు పాల్గొన్నారు.

## పుట్టపాకలో దుర్గ చిత్రం రెండవ షెడ్యూల్





*కొత్తగూడెం అర్బన్, మే 25 - ప్రభాతవార్త:*
జిల్లాకు చెందినటువంటి బొమ్మ హరిప్రసాద్, సంస్థాన్ నారాయణపురం మండలం యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకలో ఈ నెల 24,25వ తేదీల్లో దుర్గ షార్ట్‌ఫిలింని చిత్రీకరించడం జరిగింది. ఈ చిత్రంలో బలగం సినిమా ఫేం కొమరయ్య తాత, సుధాకర్‌రెడినడ, సూర్యచందర్, నాగబ్రహ్మం పాత్రని పోషించారు. చిత్రంలో సినీ నటుడు జబర్దస్త్ కళాకారుడు అప్పారావు, సారయ్య అనే పత్రికథానాయకుడి పాత్రలో నటించారు.

## విద్యావంతులు విజ్ఞతతో ఓటెయ్యండి

### - హక్కుల కోసం పోరాడే వ్యక్తులనే ఎన్నుకోండి



*కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:*
విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించి హక్కుల కోసం పోరాడే స్వతంత్ర అభ్యర్థి పాలకురి అశోక్‌కుమార్ గౌడ్‌ను గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు. శనివారం అశోక్‌కుమార్ గౌడ్‌కు మద్దతుగా జిల్లా కోర్టు ఆవరనణలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. పూర్వ ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్‌ను గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి రమేష్, మారేపల్లి సుఖేష్, ఆకాష్, ఆనంద్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

## పొనిశెట్టిని సన్మానించిన ఈటెల



*పాల్వంచ, మే 25 - ప్రభాతవార్త:*
జిల్లా బీజేపీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నాయకుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ హాజరయ్యారు. సమావేశం అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లును ఆత్మీయంగా పలకరించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... కార్యకర్తల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాల సందర్శన

### - జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి



*కొత్తగూడెం స్పోర్ట్స్, మే 25 - ప్రభాతవార్త:*
రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీఎస్) సహకారంతో జిల్లా యువజన, క్రీడల కార్యాలయం భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రగతి మైదానంలో ఉన్న టెన్నిస్, క్రికెట్, బాబూక్యాంప్‌లో ఉషు, సమ్మర్ క్యాంపును జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి సందర్శించడం



జరిగింది. టెన్నిస్‌లో సుమారు 30 మంది, క్రికెట్ 180 మంది, ఉషులో 30 మంది క్రీడాకారులు ఈ సమ్మర్ క్యాంపును వినియోగించుకున్నందుకు కోచ్‌లను అభినందించారు. క్రీడాకారులు ఈ సమ్మర్ క్యాంపులో చేరడం వల్ల మంచి క్రీడాకారులుగా ఎదగడానికి అవకాశాలున్నాయని, నిరంతర సాధాన ద్వారా జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తెచ్చిన క్రీడాకారులు అవుతారని జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి తెలిపారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం స్పోర్ట్స్, మే 25 - ప్రభాతవార్త:*
భారత ప్రభుత్వం వారు జనవరి 25 రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా 2025 సంవత్సరానికి గాను పద్మశ్రీ, పద్మ భూషణన, పద్మ విభూషణ్ అవార్డులకు సంబంధిత రంగాల్లో విశిష్ట సేవలు చేసిన వారికి ఈ అవార్డులను ప్రధానం చేయబడునని జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి తెలిపారు. అర్హత కలిగిన వారు నియమ నిబంధనలు, ధరఖాస్తులను సంబంధిత వెబ్ సైట్ ద్వారా పొందాలని, జిల్లాలో కళలు, సామాజిక కార్యక్రమాలు, పబ్లిక్ అఫైర్స్, సైన్స్‌తో పాటు వివిధ రంగాల్లో సాధించిన లక్ష్యాలను, చేసిన కృషిని 800 పదాలు మించకుండా తమ ధరఖాస్తులను సంబంధిత పత్రములను జతపర్చి తమ మెయిల్‌కు పంపించాలని అన్నారు. మూడు జతల సెట్స్ హార్డ్‌కాపీని జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయం కలెక్టరేట్‌లో ఈ నెల 31వ తేదీ లోపు అందజేయాలని అన్నారు.

## మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*రుద్రంపూర్, మే 25 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎండీ రజాక్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు. జీకేవోసీ, సీఎస్‌పీ, ఎస్అండ్‌పీసీ, ఆర్‌సీహెచ్‌పీలలో ఉద్యోగులను, సూపర్‌వైజర్లను, అధికారులను కలిసి మే 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి నాగేశ్వరరావు, గోపు కుమారస్వామి, మోహన్‌రెడ్డి, శంకర్‌బాబు, భీముడు, విప్లవరెడ్డి, బిక్షపతి, లక్ష్మణరావు, పోశం శ్రీనివాస్, కృష్ణమోహన్, జిదుల రాజేశ్వరరావు, రామారావు, కుమారస్వామి, వసంత్, సంపత్, రమేష్, శ్రీరాంమూర్తి, కోరి లాల్, అహ్మద్, నరేష్‌లు పాల్గొన్నారు.

## గొత్తికోయ పిల్లలకు సేవ చేయడం ఎంతో అదృష్టం



**లక్ష్మీదేవిపల్లి, మే 25 - ప్రభాతవార్త:**
అక్షరజ్ఞానం లేని అడవిని నమ్ముకొని బతుకున్న గొత్తికోయ కుటుంబాలను ఆదరించి ఆ కుటుంబాల పిల్లలకు అక్షర జ్ఞానం నేర్పుతున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు సేవలు ఎంతో అమోఘ్రమని అలాంటి అదృష్టం కొందరికే వస్తుంది. నిస్వార్ధంగా ఛత్తీస్‌గఢ్ వలస గొత్తికోయ పిల్లలకు సేవలందిస్తున్న బానోత్ జ్యోతి కృషి అభినందనీయమని కొల్లి ఫౌండేషన్ హైదరాబాద్ ఫౌండర్ కల్పన అన్నారు. శనివారం గట్టుమల్ల పంచాయతీ గంగమ్మకాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గొత్తికోయ పిల్లలకు అందిస్తునర్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రానికి అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఆ ప్రాంతంలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ గొత్తికోయ కఉటుంబాల పిల్లలకు అవసరమైన సదుపాయాలను తమ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్ జ్యోతి, గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం రద్దు

**లక్ష్మీదేవిపల్లి, మే 25 - ప్రభాతవార్త:**
ఎమ్మెల్సీ ఎన్నికల నేపద్యంలో ఆదివారం స్థానిక లోతువాగులో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి అన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమం రద్దు చేశారని, ఇది అందరూ గమనించాలని కోరారు.

## గిరిజన గురుకులంలో ఇంటర్‌లో ప్రవేశానికి కౌన్సెలింగ్



**పాల్వంచ రూరల్, మే 25 - ప్రభాతవార్త:**
గిరిజన గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌ల ఆదేశానుసారం గిరిజన గురుకుల బాలురకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి కౌన్సిలింగ్ విజయవంతంగా ముగిసిందని గురుకులం ఆర్‌సీవో తునికి వెంకటేశ్వరరాజు అన్నారు. శనివారం కిన్నెరసాని కళాశాలలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఉమ్మడి ఖమనమం జిల్లాలోని దాదాపు 338 మంది విద్యార్థులు హాజరయ్యారు. కృష్ణసాగర్, దమ్మపేట, కిన్నెరసాని, గుండాల, సింగరేణి, తిరుమలాయపాలెం కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లను కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయనున్నారు. కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ హరిసింగ్, కిన్నెరసాని ప్రిన్సిపాల్ గోవర్ధన్, దమ్మపేట ప్రిన్సిపాల్ జాను నాయక్, తిరుమలాయపాలెం ప్రిన్సిపల్ పుల్లయ్య, సింగరేణి వైస్ ప్రిన్సిపాల్ మార్కండేయులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్స్ కాలనీలో చోరీ

**పాల్వంచ క్రైం, మే 25 - ప్రభాతవార్త:**
పాల్వంచ పట్టణ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలో దొంగలు





హల్చల్ చేశారు. దేవినేని రోజా నివాసంలో చొరబడి సుమారు 5 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు చోరీ చేసినట్లు బాధితురాలు తెలిపారు. ఇటీవల ఇంటి యజమాని హైదరాబాద్‌కు పనినిమిత్తం వెళ్లారు. శనివారం పాల్వంచ ఇంటికి వచ్చి చూసే సరికి తలుపులు పగలగొట్టి ఉండటంతో పోలీసులు సమాచారం అందించారు. పట్టణ ఎస్సై రాము కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గొత్తికోయగూడెంలో వైద్యశిబిరం



**చంద్రుగొండ, మే 25 - ప్రభాతవార్త:**
మండలంలోని మద్దుకూరు గ్రామ శివారు మంగళిబోడు గొత్తికోయ గూడెంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎర్రగుంట ప్రరాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వ్యాధి నిరోధక టీకాలు వేశారు. గర్బిణీలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి ఆరోగ్య సూత్రాలను వివరించారు. అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు.

## నకిలీ విత్తనాలతో మోసపోవద్దు - వ్యవసాయశాఖ ఏడీఏ అఫ్జల్‌బేగం



**చంద్రుగొండ, మే 25 - ప్రభాతవార్త:**
నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని వ్యవసాయశాఖ అశ్వారావుపేట సహాయ సంచాలకులు అఫ్జల్ బేగం రైతులకు సూచిం చారు. వివిద గ్రామాల్లో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, పంటకాలం పూర్తి అయ్యే వరకు బిల్లులు భద్రపర్చుకోవాలని రైతులకు ఏడీఏ సూచించారు. గ్రామాల వారీగా ప్రతీ రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వినయ్, ఏఈవోలు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



**జూలూరుపాడు, మే 25 - ప్రభాతవార్త:**
ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం, టీజేఎస్ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం మండల పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు వాళ్ల దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్, లేళ్ల వెంకటరెడ్డి, వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, రోకటి సురేష్, నవీన్ రాథోడ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఏపిడి వెంకటపతి రాజు

**కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, కొత్త లింగాల గ్రామాలలో నర్సరీల ను ఏపీడీ వెంకటపతి రాజు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణ చర్యలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు.ఎత్తు పెరిగిన మొక్కలను షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ మాన్సింగ్, వన సేవక్‌లు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం



**కొత్తగూడెం అర్బన్, మే 25 - ప్రభాతవార్త:**
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు శనివారం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నాయకులు విస్తృత ప్రచారం చేశారు. కొత్తగూడెం మల్లన్న టీం ఇంచార్జి తాటిపల్లి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కు రెండో నంబర్‌పై మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత పది సంవత్సరాలుగా కూడా తీన్మార్ మల్లన్న వెనకాల ఉండి ప్రతీ కార్యక్రమంలో కూడా నేనున్నాను అంటూ పాదయాత్రలో కానీ వాహనయాత్రలో కానీ గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కానీ కొత్తగూడెం నియోజకవర్గంలో ముందుండి చూసుకున్న వ్యక్తి తాటిపల్లి శ్రావణ్‌కుమార్. మల్లన్న అంటే ఎంత అభిమానం అతనికి తెలుసు ఎన్నో ఒడిదుడుకులు ఏమైనా సమస్య వస్తే మల్లనర్న హైదరాబాద్‌లో ఉంటాడు అని హేళన చేసిన వాళ్లు కూడా చాలామంది అయినా కూడా పట్టు విడవని మనుషుల మల్లన్నపై ప్రేమ చూపుతూ మల్లన్న వెనకాలే ఉండాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్న ఒకే ఒక వ్యక్తి తాటిపల్లి శ్రావణ్ కొత్తగూడెం టీం ఇంచార్జి. మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియాజ్ ఖాన్, అజయ్, చారి, రాజుగౌడ్, ఆనంద్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 25 - ప్రభాతవార్త:**
భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం స్థానిక టీచర్స్ భవన్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం ఆవశ్యకత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అభిమన్యు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ... అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడటం లక్ష్యంగా పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. కొన్ని పాఠశాలల ప్రతీ విద్యాసంవత్సరంలో 10 శాతం నుంచి 30 శాతం ఫీజులను పెంచుతున్నాయని, ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతన్న విద్యా ఖర్చులను ఎదుర్కొంటుననన తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో రేపాకుల శ్రీనివాస్, వీరభద్రం, కాంపాటి పృద్వీ, లిక్కి బాలరాజు, కాళంగి హరికృష్ణ, గణేష్, తాండ్ర వెంకటేశ్వర్లు, లక్ష్మి, సమ్మయ్య, నాగకృష్ణ, భవ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పట్టభద్రుల ఎన్నికల ప్రచారం

**నేడు పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి**

**ఉదయం 8 నుంచి 4గంటల వరకు పోలింగ్**

**రిజర్వ్ బ్యాలెట్ బాక్సులు సర్వం సిద్ధం**

**రఘునాథపాలెంలో 2259 మంది ఓటర్లు**



**రఘునాథపాలెం, మే 25, ప్రభాతవార్త:** శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల ప్రచారం పరిసమాప్తమైంది. ఈ నెల 27వ తేదిన జరగనున్న ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకొని శనివారం పోలింగ్ ప్రచార ఘట్టం ముగిసింది. తెలంగాణ పట్టభద్రుల ఖమ్మం, నల్గొండ, వరంగల్ స్థానానికి జరగనున్న ఎన్నికల్లో రఘునాథపాలెం మండల వ్యాప్తంగా 2259 మంది ఓటర్లు కలరు. పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా రఘునాథపాలెం ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఈ బూత్‌ల్లో 1413 మంది పురుషులు, 846మంది స్త్రీలు పట్టభద్రుల ఓటు హక్కు కలిగి ఉన్నారు. వీరందరు ఉదయం 8గంటలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి చేరుకొని సాయంత్రం 4గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ స్థానానికి కూటమి తరుపున తీన్మార్ మల్లన్న బీజేపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బారసా అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి పోటి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ముగ్గురు అభ్యర్డులు మండలంలో విస్తృతంగా పర్యటించి పట్టభద్రులను కలుసుకొని తమకు ఓటు హక్కు వినియోగించాలని అభ్యర్థించారు. మరోవైపు గ్రామాల్లో కూడా ఆయా పార్టీల అభ్యర్థుల తరుపున పట్టభద్రుల యువతి యువకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి పట్టభద్రుల ఓటర్లు చైతన్య పర్చారు. ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు 26 ఆదివారం ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి సామాగ్రి తరలించనున్నారు. ఉప ఎన్ని కలను దృష్టిలో పెట్టుకొని 27 సోమ వారం జరగనున్న పోలింగ్‌కు పక్క ప్రణాళికతో పకడ్బందీగా ఏర్పాటు చేశా రు. వివిధ ప్రాంతాల్లో ఉన్నటు వంటి పట్టభద్రులు ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం కూడా పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెల వును ఎన్నికల సంఘం ప్రకటించడంతో సూ దూర ప్రాంతం నుంచి ఇప్పటికే ఓటు హక్కును వినియోగిం చుకోవ డానికి ఇండ్లకు చేరుకుం టున్నారు. మరోవైపు అత్యంత విలువైన పట్టభద్రుల ఓటు ను ఎలాగైనా వినియోగించుకోవాలని లక్ష్యంతో ఇతర రాష్ట్రాల్లో వివిధ హోదాల్లో ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగస్థులు సైతం ఎలాగైనా ఓటు హక్కు వారి నుంచి వినియోగించుకోవాలనే లక్ష్యంతో వివిధ పార్టీల అభ్యర్డులు వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని చేరవేసి రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం మీద ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో పోలింగ్ అధికారులు నిర్దేశించిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లకు ఆదివారం బ్యాలెట్ బాక్సులతో చేరుకోనున్నారు. రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మల పల్లి శ్రీహరి పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు పర్యవేక్షణ చేయనున్నారు.



## సర్వజ్ఞ విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి

**ఖమ్మం, విద్యావిభాగం, మే 25, ప్రభాతవార్త:**

స్థానిక విడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ప్రాహిణ్య చౌదరి స్టేట్ లెవెల్ అన్‌లైన్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో జూనియర్స్ క్యాటగిరిలో ఫస్ట్ ప్రైజ్ విన్నర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్, డైరెక్టర్ కె.నీలిమ, పాఠశాల ప్రధానోప్యాయురాలు పి.రజిని, విద్యార్థినీ అభినందించారు. డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థిని సి.ప్రాహిణ్యచౌదరి ఈ ఘనత సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ సర్వజ్ఞలో చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించటం ద్వారా నవ సమాజ నిర్మాతలుగా మారగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కేబీఆర్ పార్కు హైద్రాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఆవార్డు ప్రధాన ఉత్సవంలో పాల్గొని రాష్ట్ర స్థాయి టాపర్ జూనియర్స్ కేటగిరి జ్ఞాపికను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# కంకరపోసి కనపడకుండా పోయారు

**- ఏండ్లు గడుస్తున్నా కనబడని గుత్తేదారు**

**- నాసిరకం పనులను చూపుతున్న అన్నదాతలు**

**- నాణ్యతతో పనులు పూర్తి చేసి ఆదుకోవాలని అన్నదాతల ఆవేదన**



**చంద్రుగొండ, మే 25 - ప్రభాతవార్త:** వడ్డించేవాడు మన వాడు అయినప్పుడు వరుసలో ఎక్కడ కూర్చున్నా అందాల్సినవి అన్ని అందుతాయన్న సామెత... ఈ కాంట్రాక్టర్‌కు సరిపోయే చందంగా ఉంది అన్నట్లుగా కాంట్రాక్టర్‌కు, ఐటీడీఏలో ఉన్నతస్థాయి అధికారుల అండదండలతో చంద్రుగొండ మండల కేంద్రం అయ్యన్నపాలెం గ్రామం నుంచి బెండాలపాడు వెళ్లే లింక్ రోడ్డు సుమారు రెండు నుంచి మూడు కిలోమీటర్లు ఉన్న రోడ్డును సుమారు రూ.2.80 కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సదరు కాంట్రాక్టర్ టెండర్ ద్వారా గత రెండు సంవత్సరాలు క్రితం దక్కించుకున్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా పనులను ప్రారంభించారు. అందులోనే భాగంగా పనులను ప్రారంభించారు. అందులో భాగంగా అదే రోడ్డు, చెరువుకట్టపై రోడ్డుకు తగిన విస్తరణ సరిపోక పోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో చెరువు కట్టను ఇరువైపులా కొన్ని అడుగుల మేర కట్ట అంచును తొలగించి బీటీ రోడ్డు పోయాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్, ఆదర బాదరగా ఆ చెరువు కట్టను ఇరువైపులా కొంత కట్ట అంచును తొలగించారు. అనంతరం తొలగించిన దానిని బీటీ రోడ్డు వంగకుండా కావాల్సిన గ్రావెల్ నింపపోవడంతో అది కాస్త కురుస్తున్న వర్షాలకు కోతకు గురవుతూ గతంలో రెండు ట్రాక్టర్లు అవలీలగా పోయిన ట్రాక్టర్లు ప్రస్తుతం ఒక ట్రాక్టర్ వస్తే టూ వీలర్‌నపై పోవడం కష్టంగా ఉందంటూ అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. అన్నదాతల్లో కొందరు వెనకట మా తాతలు చెప్పిట్లేగా కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా అయింది. అంటూ అన్నదాతలు చెప్పుకొస్తున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లేందుకు బీటీ రోడ్డు అవుతుందని ఆశపడితే ఉన్న పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు అన్నదాతలు ఆసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా సదరుర కాంట్రాక్టర్ ఐటీడీఏ శాఖలో ఉన్నతస్థాయి, ఓ అధికారి అండదండలు పుష్కలంగా ఉండటంతో తను ఆడింది ఆట పాడింది పాట అన్నట్లుగా అదే రోడ్‌లో రైల్వే బ్రిడ్జి పక్కన నిర్మాణంలో అంతా నాసిరకంతో పనులు చేయడంతో ఇపనపటికే సపట అడుగు భాగంలో కొంత మేర కోతకు గురైందంటూ రైతులు స్వయంగా తెలుపుతున్నారు. ఇది కొంతకాలానికే కొట్టుకుపోతుందంటూ తెలిపారు. కాంట్రాక్టర్‌ని అడిగే వారు లేకపోవడంతో సాయిగా ఉండాల్సిన రోడ్డుని సైతం వంకర, టింకరగా చాలా అధ్వాన్నంగా పోస్తున్నారంటూ తెలిపారు. కొన్నిచోట్ల వరద తాకిడీకి కంకరతో పోసినట్లుగా గుంతలు ఏర్పడుతున్నాయి. ఇంత నాసిరకంగా చేపట్టిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో చూస్తే ఆ శాఖలో పెద్ద సారు అండదండలు కాంట్రాక్టర్‌కు నిండుగానే ఉన్నాయన్నట్లు విమర్శలు వెలుగుతున్నాయి. సంవత్సరాలు గడుస్తున్నా రోడునడ పనులు పూర్తి కాకపోవడంతో శనివారం ఆ రోడ్‌లో వెళ్లే కొందరు అన్నదాతలు ప్రభాతవార్తకు సమాచారం ఇస్తూ ఆ రోడ్‌లో జరుగుతున్న అవకతవకలు నాసిరకం పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నాసిరకం పనులు చేసినా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన బీటీ రోడ్డు పనులను పూర్తి చేయాలని అన్నదాతలు కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

**- అదికారులు ఎక్కడా.? పనులు ఎప్పుడు పూర్తవుతాయి : రైతు లక్ష్మణరావు**



సంబంధిత అధికారులు ఎక్కడ ఉన్నారు.? ఈ రోడ్డు పనులు ఎప్పుడు పూర్తవుతాయంటూ ఇంత ఆలస్యమా, సంవత్సరాలు గడుస్తున్న పనులు పూర్తి కాలేదు. అయినా జరిగిన పనుల్లో అంత నాసిరకమే సంబంధిత అధికారులు సంబంధించి ప్రభుత్వ కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్‌తో రోడ్డు పనులు నాణ్యతతో కూడిన బీటీ రోడ్డు పనులను చేయించి పూర్తి చేయాలని కోరారు.

**- కాంట్రాక్టర్ ఎక్కడ.? ఏళ్లు గడుస్తున్న పనులు పూర్తికాలే : రైతు అప్పారావు**



అయ్యన్నపాలెం నుంచి బెండాలపాడును కలిపే లింకు రోడ్డు పనులను చేయకుండా కనపడకుండా పోయి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా పనులు పూరినత కాకపోగా చేసిన పనిలో నాసిరకంగా నిర్మించడంతో ఈ రోడ్డు నిర్మించిన సప్తట నిర్మాణం అడుగు భాగంలో ఇప్పటికే కొట్టుకుపోయే ప్రమాదం ఉందంటూ తెలిపారు. రెండు నుంచి మూడు కోట్లతో బీటీ రోడ్డుకు ప్రభుత్వ నిధులు కేటాయిస్తే ఇంత వరకు పనులు పూర్తి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేసి ఆ రోడ్డును అన్నదాతలందరికీ అందుబాటులో తీసుకురావాలని కోరారు. అదే విధంగా చెరువు కట్టని విస్తీర్ణం కోసం ఇరువైపులా తవ్వి వదిలేయడంతో ఆ కట్ట, రోడ్డుపై ట్రాక్టర్లు మోటార్ సైకిల్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.

**- అంతా నాసిరకమే : రైతు అప్పాజీ**

అసలు అధికారులు ఏం చేస్తున్నారు. మండల ప్రజలు అనుకునేది నిజంగా అనిపిస్తుంది. కాంట్రాక్టర్‌కు పై స్థాయి అధికారులు అండదండలు నిండుగానే ఉన్నాయని ఆరోపణలు నిజమే అనుకునే విధంగా రోడ్డు పనులు అంతా నాసిరకం పనులు చేస్తున్నారన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మండల అభివృద్ధి కోసం సుమారు మూడు కోట్ల రూపాయలు నిధులు ఐటీడీఏ ద్వారా ఆ రోడ్డుకు మంజూరు చేస్తే సంవత్సరాలు గడుస్తున్న పనులు పూరినత చేయకపోవడం, అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో సదరు కాంట్రాక్టర్ తనకి ఇష్టం వచ్చినట్లు పనులను మసిపూసి మారేడుకాయ చేసినట్లుగా మట్టిపోసి మమా అనిపించడంతో ఇప్పటికే రోడ్డుతో పాటు సప్తట అడుగు భాగంలో కొంత మేర కొట్టుకుపోయి ఆఖరికి నిర్మాణానికి వాడిన ఐరన్ సెటర్లు కూడా తొలగించకుండానే ప్లాస్టింగ్ చేయడంతో ఎప్పుడైనా వరద తాకిడీకి కొట్టుకుపోయి ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనరా సంబంధిత అధికారులు స్పందించి పనులను పూర్తి చేసి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతున్నారు.

**- వివరాల కోసం కాంట్రాక్టర్ సంప్రదించగా స్పందించలేదు...**



సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డునిర్మాణం పనుల అవసరాల కోసం సంప్రదించి అందుకు ఫోన్‌లో పలుమార్లు సంప్రదించగా స్పందించకపోవడం మరెన్నో అనుమానాలకు తావిస్తోంది.

# వర్షాకాలం వచ్చేలోపు పనులన్నీ పూర్తి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి



**కార్పొరేషన్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** శానిటేషన్, ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఆదర్శసురభీ పలు డివిజన్లలో శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులతో శనివారం సందర్శన చేశారు. పలు ప్రాంతాల్లో కాలువలు ఎక్కడెక్కడ తీశారు అనేది వాళ్ల దగ్గర ఉన్నటువంటి రిజిస్టర్‌ను బుక్ చేసి ఆ రిజిస్టర్‌లో ఏ ప్రదేశంలో పనిచేశారు అక్కడికి వెళ్లి అక్కడ ఇంటి యజమాని మీ ఇంటి ముందు కాల్వ తీశారా లేదా అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. శానిటేషన్ వర్కర్స్ బుక్‌లో సంతకాలు పెట్టిందది ఆఇంటి వాళ్లరది కాదనేది కూడా అక్కడ వారిని కనుకొన్నారు. 21వ డివిజన్ జవాన్ సరిగా బుక్‌మైయింటెన్ చేసినందున ఇలా ఇంకోసారి చేస్తే తనపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. అదే విధంగా 24,29 డివిజన్‌లో గ్యాంగ్ వర్క్ నడస్తుండగా అక్కడికి వెళ్లి పరిశీలించారు. పెద్ద కాలువలు ఉన్నటువంటి దగ్గరనే గ్యాంగ్ వర్క్‌పెట్టి పనిచేయించుకోవాలని చెప్పటం జరిగింది. మెయిన్ డ్రైనేజి బ్లాక్ అయ్యిందో ఉందో అక్కడ గ్యాంగ్ వర్క్‌పెట్టి శుభ్రపర్చాలని చెప్పడం జరిగింది. 29వ డివిజన్ జవాన్ కూడా సరిగా బుక్ మెయింటెన్స్ లేనందున ఇలా ఇంకోసారి చేస్తే తనపై సంబంధిత ఎస్సైపై చర్యలు తీసుకుంటానని అన్నారు. 37వ డివిజన్ రావిచెట్టు బజార్ రైల్వేగేట్ దగ్గర ఉన్నటువంటి కాలువని పరిశీలించి అక్కడ చెత్తను జెసిపితో శుభ్రపర్చాలని సంబంధిత జవాన్‌కి ఎస్సైకి చెప్పడం జరిగింది. దానవాయిగూడెంలో పర్యటించి అక్కడ నిర్మాణంలో ఉన్నటువంటి కాలువను, సిసిరోడ్లను పరిశీలించడం జరిగింది. సిసి డ్రైనేజి పనులు రోడ్డు పనులు వర్షాకాలం వచ్చేలోపు త్వరగా పూర్తి చేయాలని జరిగింది. అక్కడది రోడ్డు పనుల వల్ల గాని డ్రైనేజి వల్ల గాని వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా వర్షాకాలం వచ్చేలోపే పనులన్నీ పూర్తి కావాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లు చెప్పడం జరిగింది. దానవాయిగూడెంలో ర్యటించి అక్కడ నిర్మాణంలో ఉన్నటువంటి కాలువలను సిసి రోడ్లను పరిశీలించడం జరిగింది. సిసి డ్రైనేజి పనులు, రోడ్డు పనులు వర్షాకాలం వచ్చేలోపు త్వరగా పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. రోడ్డు పనుల వల్ల గాని డ్రైనేజి పనుల వల్ల గాని వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా వర్షాకాలం వచ్చేలోపు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లు చెప్పడం జరిగింది. అంతే దానవాయిగూడెంలో ఉన్నటువంటి ఫిల్టర్‌బెడ్‌ని పరిశీలించి అక్కడ నీటి సప్లయి ఎలా ఉన్నది డివిజన్స్‌కి ఎంత సేపు సప్లయి ఇస్తున్నారనేది సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటిని ఎలా ఫిల్టర్ చేస్తున్నారు ఎంత పర్సెంట్ ఫిల్టర్ అవుతున్నాయి అనేది చెక్ చేయడం జరిగింది. అంతే చెక్ డ్యాం దగ్గరికి వెళ్లి వాటర్ లెవల్స్ ఎన్ని రోజులకు సరిపడి ఉన్నాయనేది సంబంధిత అధికారులతో కలిసి చూడడం జరిగింది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**కార్పొరేషన్, మే 25,ప్రభాతవార్త:** నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ నందు ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేస్తున్నటువంటి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. 25వ డివిజన్‌లో ఓటర్లందరిని కలిసి బ్యాలెట్ పేపర్‌లోని రెండో నెంబర్ అంకె వేసి అత్యధిక మెజార్టీతో తీన్మార్ మల్లన్నను గెలిపించి ప్రశ్నించే గొంతు కాకుండా పరిష్కరించే గొంతుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, కోశాధికారి రాకొండె కృష్ణ పబ్లిక్ సిటీ చైర్మన్ అనిశెట్టి గిరిబాబు, ఖమ్మం నగర ఎస్సీ సెల్ నాయకుడు నాగభూషణం, కందికొండ శ్రీను, ఎలగందుల శీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లా మోహన్‌రావు, రమేష్, ముదులాగర్ శ్రీను, మహమ్మద్ ఖాదర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యాన్ని తొలగించారు

### గుంతల్ని పూడ్చారు, తొలగిన గేట్‌వాల్ ఇబ్బందులు

### ఆఘమేఘాల మీద వీధిలైట్లు

### వార్త కథనానికి స్పందన

**రఘునాథపాలెం, మే 25, ప్రభాతవార్త:**



రఘునాథపాలెం మండలం ర్యాంక తండా గిరిజన గ్రామాల్లో శనివారం అధికార యంత్రాంగం కదిలింది. ఈ తండాలో సీజనల్ వ్యాదుల నుంచి రక్షించాలని కోరుతూ వార్త ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించి రంగంలోకి దిగారు. నెలలు తరబడి గేట్‌వాల్ లీకేజి వల్ల తండాల్లో నివశిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పారిశుద్ద్యంపై దృష్టి పెట్టడం లేదని ప్రత్యేక అధికారి స్వయంగా తండాలు సందర్శించి గిరిజనులు కలియతిరిగి వాస్తవ పరిస్థితుల్ని పరిశీలించిన అనంతరం దిద్దుబాటుకు ఉపక్రమించారు. పంచాయితి కార్యదర్శి మాలోత్ గాంధీ గ్రామంలోని ప్రజలు పెద్దలతో చర్చించి పంచాయితీల నిధులు లేనప్పటికి జెసిబి ద్వారా ట్రాక్టర్లు పురమాయించి నీరు నిల్వ ఉన్న గుంతల్లో మట్టి నింపి అక్కడ ఎలాంటి వ్యాదులు సంక్రమించకుండా చొరవ తీసుకున్నారు. అంతే కాకుండా వివిద వీధుల్లో అందకారంలో ఉన్న విద్యుత్ స్థంబాలకు వీధిలైట్లు ఏర్పాటు చేసి డ్రైనేజి ప్రాంతాలను పరిశీలించి వర్షపు పల్లపు ప్రాంతాల్లో ఉన్నటువంటి నీటిని సైతం మళ్లించి తండా వాసులకు ఉపశమనం కలిగించారు.గత కొంతకాలంగా పారిశుద్ద్యం లోపించి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎట్టకేలకు పనులు పూర్తి చేయడంతో తండా వాసులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రత్యేక అధికారి ఇంటూరి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో తండా వాసులు అభినందించారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - సమస్యలపై ప్రజాగొంతుక మల్లన్న

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**



మీకోసం ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను విద్యావంతులు, మేథావులు మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగుల పట్ల అనుచిత వైఖరి అనునిత్యం క్యూన్యూస్ వేదికగా ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని ఎండగడుతూ అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఎన్నికల్లో మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చి, నిరుద్యోగులు, విద్యార్దుల కోసం జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసి, పోటీ పరీక్షలు నిర్వహించేందుకు సిద్దమవుతోందని అన్నారు. ఈనెల 27న జరగబోయే వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేస్తున్న తీన్మార్ మల్లన్న ఖమ్మం నియోజకవర్గ విద్యావంతులందరూ బ్యాలెట్ బాక్సులో 2నెంబర్‌లో 1అని రాసి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# నకిలీ లేబుల్ ప్యాకెట్లను నమ్మద్దు

### గ్రామాల్లో అనుమానితులపై నిఘా

### ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహం

### జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల

**రఘునాథపాలెం, మే 25, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులు మోసపోయి గుడ్డ సంచుల్లో అనుమానితులుగా తిరుగుతూ విత్తనాలు విక్రయించే వారి వద్ద కొనవద్దని అలాంటి వారిపై నిఘాతో పాటు సమాచారం అందించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్ల పాటి విజయనిర్మల సూచించారు. రఘునాథపాలెం మండలం రేగుల చలక, కోయచలక గ్రామాల్లో శనివారం రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశాల్లో ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఎవరైనా గుడ్డ సంచుల్లో విత్తనాలు విక్రయించడానికి వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని నమ్మి తెలిసి కొనుగోలు చేసి నష్టపోతే దానికి ఎవరు బాధ్యులు కారని వివరించారు.



నకిలీలేబుల్ ప్యాకెట్లలో కాని విత్తనాలు ప్యాకెట్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమానితులు వద్ద కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. అధికృత లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఈ మేరకు ప్రతి ఏటా గ్రామాల్లో రైతులను చైతన్య పర్చి అవగాహన కల్పిస్తున్న తరుణంలో ఈ ఏడాది కూడా ఇలాంటి సదస్సులు నిర్వహించి వారికి సూచనలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సదస్సులో డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఇంటూరి భాస్కర్‌రావు, విస్తరణాధికారులు శివకృష్ణ, కార్తిక్, సాయివేదవ్యాస్, బుచ్చిబాబు, త్రివేణి, వెంకట్‌లీల, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు బీజేపీ దూరం

### దేశ భవిష్యత్తు కోసం ప్రేమేందర్‌రెడ్డికి ఓటు వేయాలి: ఈటల

**కొత్తగూడెం టౌన్, మే 25 - ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ ఎప్పుడు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయదని ఓట్లను కొనుగోలు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడదని ప్రలోభాలకు దూరంగా ఉండే ఏకైక పార్టీ బీజేపీ అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల చివరిరోజు శనివారం నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ (ఆర్‌కే) అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... ఆత్మ గౌరవానికి ప్రతీక అని అటువంటి ఓటును అమ్ముకోవడం, వృధాచేసుకోవడం సరైంది కాదని , ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని, దేశం కోసం నిత్యం పాటుపడే బీజేపీకే వేయాలని అన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను నయవంచనకు గురి చేశాడని, తెలంగాణ ప్రజలతో పాటు తెలంగాణలో ఉన్న ప్రతీ ఒక్కరూ నమ్మి మోసపోయారని, కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని నిరుద్యోగుల ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ కంటే విచిత్రమైన మనిషి రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్‌ను విడుదల



చేస్తానని తొలి సంతకం నిరుద్యోగుల భవిష్యత్తును తీర్చిదిద్దుటకైనని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. మోడీ ఆశీర్వాదంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తొలుత ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు తాండ్ర వినోద్‌రావు, సీతారాంనాయక్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నరేంద్రబాబు, నాయకులు రమేష్, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, జల్లారపు శ్రీనివాస్, బానోత్ విజయలక్ష్మి, సలీం, నోముల రమేష్, నిర్మల, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.




# పినపాకలో 8,551 మంది పట్టభద్రుల ఓటర్లు

**- పట్టభద్రుల ఓటర్ల కోసం ll పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**-అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత చర్యలు**

**-మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 25 :*

పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్లు 8,551 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నెల 27న జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల కోసం 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి తెలిపారు. మణుగూరు మండలంలో 3 , అశ్వాపురం మండలంలో 2, బూర్గంపాడు మండలంలో 2, పినపాకలో1, కరకగూడెంలో1, గుండాలంలో1, అళ్లపల్లిలో1 చొప్పున 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఈ పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 8,551 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో మహిళలు 3609 మంది, పురుషులు 4942 మంది మొత్తం 8551 పట్ట భద్రుల ఓటర్లు ఉన్నారు. మణుగూరు మండలంలో ఏర్పాటు చేసి 239 పోలింగ్ కేంద్రంలో 981 మంది, 240 పోలింగ్ కేంద్రంలో 1043 మంది, 241 పోలింగ్ కేంద్రంలో 1068 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. అశ్వాపురం మండలంలో ఏర్పాటు చేసి 237 పోలింగ్ కేంద్రంలో 696 మంది, 238 పోలింగ్ కేంద్రంలో 573 మంది, బూర్గంపాడు మండలంలో ఏర్పాటు చేసిన 235 పోలింగ్ కేంద్రంలో 1091 మంది, 236 పోలింగ్ కేంద్రంలో 987 మంది, గుండాల మండలంలో ఏర్పాటు చేసిన 245 పోలింగ్ కేంద్రంలో447 మంది, ఆళ్లపల్లి మండలంలో ఏర్పాటు చేసిన 244 పోలింగ్ కేంద్రంలో 239 మంది, కరకగూడెం మండలంలో ఏర్పాటు చేసిన 243 పోలింగ్ కేంద్రంలో 598 మంది, పినపాక మండలంలో ఏర్పాటు చేసిన 242 పోలింగ్ కేంద్రంలో 828 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే అధికారులు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తూ అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత చర్యలు**
**-మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి**



పినపాక నియోజకవర్గంలో పట్టు భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. ఈ నెల 27న జరగనున్న వరంగల్,నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు, పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంటుందన్నారు. మణుగూరు సబ్ డివిజన్‌లో పోలింగ్ కేంద్రాల వద్ద సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని, ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అన్ని మండలాల ప్రజలు, పట్ట భద్రులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగే అందుకు సహకరించాలని అన్నారు. ప్రతి మండలంలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పట్ట భద్రుల ఎమ్మెల్సీఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 25ః*



పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలో పట్ట భద్రులను కలిసి ఈనెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్డొండ జిల్లాల పట్టు భద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ విలువైన మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి తీన్మార్ మలన్నకు వేయాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును ఏ శక్తి ఆపలేదని,భారీ మెజార్టీతో గెలువబోతున్నారని అన్నారు. పట్టభద్రులందరూ మల్లన్న వైపే ఉన్నారనిఅన్నారు. మండలంతో పాటు మణుగూరు మున్సిపాటిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్ట భద్రులను కలిసి పట్టు భద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, బల్లెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లబడ్డ వాతావరణం

*అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.*

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి ప్రభావంతో వాతావరణం చల్లబడింది.శుక్రవారం వరకు భానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శించడంతో ఇండ్లకే పరిమితమైన ప్రజలు శనివారం ఉదయం నుండి సాయంత్రంవరకు వాతావరణం చల్లబడటంతో మండల ప్రజలు ఉపశమనం పొంది తమ పెండింగ్ పనులు పూర్తి చేసుకున్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

*అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.*

నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ శనివారం పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలోని పట్టభద్రుల ఓటర్లను కలసి కరపత్రాలు పంచుతూ ప్రశించే గొంతుకను చట్టసభలకు పంపించాల్సిన అవసరం వుందంటూ ఓట్లను అభ్యర్ధించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ సదర్‌లాల్ మట్ట వీరభద్రారెడ్డి హర్ష తదితరులు పాల్గొన్నారు.



## రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

*అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.*



నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శనివారం మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్ మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఆధ్వర్యంలో మొండికుంటలో విస్తృత ప్రచారం నిర్వహించారు.విద్యావంతుడు స్నేహశీలి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్దించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి రామగిరి భాస్కర్ శివారపు డాక్టర్‌బాబు బిక్షంరెడ్డి ఉపేందర్ పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందించాలి

**-ఎంపీడీవో జమలారెడ్డి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*



ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించే లోపు స్కూల్ యూనిఫాంలో సకాలంలో అందించాలని ఎంపీడీవో జమలారెడ్డి ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐకేపీ సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మండల వ్యాప్తంగా వారి క్లస్టర్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో యూనిఫాం అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐకేపీ ఏపీఎం నాగార్జున, సీసీలు తులసీ, రాంబాబు, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు -వ్యకాస

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఉపాధికూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీసం రోజుకు రూ.600లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణ శివారులో ఉపాధి పని చేస్తున్న పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి పర్యటించారు. శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని, మండుటెండలో పనిచేసిన రోజు కూలీ రూ.90లోపు పడుతుందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పని ప్రదేశంలో టెంట్లు, మంచినీరు మొదలగు సౌకర్యాలు అందుబాటులో లేవని కూలీలు వాపోయారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ .. ఉపాధం పథకం ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల రాలేదని,2004లో వామపక్షాలు నిర్వహించిన పోరాటాలు, పార్లమెంట్‌లో వారి కృషి ఫలితంగా ఉపాధి చట్టం వచ్చిందని, దీనిని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోదని విమర్శించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సరైన వేతనాలు రాకపోవడం దారుణమని అన్నారు. ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు, మంచినీటి సౌకర్యాలు ఉండాలని, చట్టంలో చెబుతున్న అవి అమలు జరగకపోవడం అన్యాయమని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని, పని ప్రదేశాలలో మంచినీరు, టెంట్లు మొదలగు సౌకర్యాలు కల్పించాలని పలుగు, పారా పదునుకు ప్రత్యేక నిధి కేటాయించాలని గడ్డం స్వామి డిమాండ్ చేశారు. ఈ పర్యటన కార్యక్రమంలో కుర్స రమణ, రాధా, నాగమణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిని మరిపించేలా వసతి గృహాలు -భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్‌జైన్



*అశ్వారావుపేట రూరల్, మే 25 ప్రభాతవార్త:*
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇంటిని మరిపించేలా పాఠశాల, వసతి గృహాలను సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్‌జైన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని భీమునిగూడెం, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలను పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో పాఠశాలలో బాత్‌రూమ్‌లు, మంచినీటి పంపులు, సైడ్ కాలువలు, డార్మెటరి, తరగతి



గదులు పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలను ప్రతీ రోజు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వెసవి సెలవులు పూర్తయి తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థిని, విద్యార్థులకు అనువుగా ఉండేలా మైనర్ రిపేర్‌లు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పడుకునే గదిలో నాలుగు బెడ్‌లకు ఒక ఫ్యాన్ ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు చేపట్టామన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులు రాగానే వారు ఇంటిని మర్చి పోయేలా మంచి వసతి సౌకర్యాలు కల్పించి వారి విద్యకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని పిఓ తెలిపారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి క్రీడాస్థలాలు సిద్ధం చేయాలని ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ డిఇ రామిరెడ్డి, దమ్మపేట ఎటిడిఓ చంద్రమోహన్, ఆశ్రమ పాఠశాల హెచ ఎం పద్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ



*వేంసూరు, మే 25, ప్రభాతవార్త:*
వేంసూరు మండల పరిధిలోని కందుకూరు, మర్లపాడు గ్రామాల సొసైటీ కార్యాలయాల్లో రైతులకు శనివారం సబ్సీడీపై జీలుగు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఏడిఏ యు. నర్సింహారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల్లో సేంద్రీయ కర్బనం తగ్గడం వల్ల ఎన్ని రకాల రసాయ ఎరువులు వాడినా దిగుబడి రాకపోగా, పెట్టుబడులు పెరుగుతున్నాయని దీంతో భూములు నిస్సారవంతమవుతున్నాయని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు పచ్చి రొట్ట విత్తనాలు మరియు జీలుగు విత్తనాలు వాడాలని సూచించారు. అలాగే ప్రతి రైతు విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు తీసుకొని జాగ్రత్తగా భద్రపరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఏఈవోలు, సొసైటీ సీఈఓలు మరియు రైతులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఎమ్మెల్యే కోరం ప్రచారం



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త25:*
కాంగ్రెస్ పార్టీ ఖమ్మం,వరంగల్,నల్గొండా జిల్లాల ఉమ్మడి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతు పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యేకోరం కనకయ్య విస్తృతంగ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ అయన 17,18 వార్డుల్లో పర్యటించి ఈ వార్డు పరిధిలో ఉన్న గ్రాడ్యుయెట్ ఓటర్లనుకలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. మతోన్మాద బిజేపితో బిఆర్ఎస్ జతకట్టి దేశంలో అంతర్గత యుద్ధం,హిందు,ముస్లీం,క్రైస్తవులు మధ్యచిచ్చు పెట్టాలని చూసునందన్నారు. ఇలాంటి వారికి పట్టభద్రులైన ఓటర్లు తగిత బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట మున్సిపల్ చైర్మన దమ్మాల పాటి వెంకటేశ్వరరావు,కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## విద్యార్థిని మృతిపై విచారణ చేయించాలి



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త25:*
భద్రాచలంలోని మారుతీ నర్సింగ్ కళాశాలకు చెందిన నర్సింగ్ విద్యార్థిని కారుణ్య అనుమానస్పద మృతిపై పోలీసు విచారణ చేపట్టాలనా పీడీఎస్‌యు జిల్లా కోశాధికారి గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ అయన శనివారం విడుదల చేసిన ఒప్రకటనలో విద్యార్థిని మృతిపై అనేక అనుమానాలను వ్యక్తంచేశారు. కారుణ్య మృతిపై కాలేజీ యాజమాన్యం దాట వేసే సమాధానం చెపుతుందన్నారు. మృతురాలికి తల్లిదండ్రులు ఎవరు లేకవటంతో కొంత మందితోకాలేజి యాజమాన్యం కుమ్మకై రూ.25లక్షలకు ఒప్పందం చేసుకోని కేసు ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కారుణ్య మృతిపై తాముజిల్లా రాష్ట్రవ్యాపితంగ ఆందోళనలు చెపడతామన్నారు. కారుణ్య మరణాన్ని సింధు,సంధ్య తదితరులు త్రీవంగ ఖండించారు.

## జాతీయ పండుగ రోజులను వేతనంతో కూడిన సెలవు దినంగా వర్తింప చేయాలి : ఇఫ్టూ



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త25:*
సింగరేణి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జాతీయ పండుగ రోజులను వేతనంతో కూడి సెలవు దిదానులుగా వర్తింప చేయాలని ఇఫ్టు అనుబంధ కార్మికసంఘంగ రాష్ట్ర నాయకుడు యాకుబ్‌షావలి సింగరేణి యాజమాన్యన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మికులు ఎదురకుంటున్న 10 రకాల సమస్యలతో కూడిన వినత పత్రాన్ని సింగరేణశి అధికారులకు అందజేసారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, సింగరేణిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడికి గురైతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగిన వేతనం వర్తింప చేయాలని ప్రభుత్వాన్నిసింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికులతో 12 గంటల పని చేయించుకోని కేవలం 8 గంటలకు మాత్రమే ఫిఎఫ్ వర్తింప చేస్తున్నరన్నారు. జీతం చీట్టిలు ఇవ్వటంల లేదని, కనీసవేతనంఅమలు చేయటం లేదని, పర్మినేట్ ఎంప్లాయాస్‌కి వర్తించే అన్ని రకాల సదుపాయలను వర్తింప చేయాలని, కంట్ర్యూబుషన్ ఫించన్ విధానం వర్తింపుచేయాలని డిమాండ్ చేశారు. సత్యనారయణ ,రాజేశ్వరి, గణేస్, వెంకన్నశ్రీను,వెంకటేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బిఆర్ఎస్,కాంగ్రెస్ రెండు ఒక్కటే : ఈటల



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త25:*
యాభై ఏళ్ళు దేశాని,రాష్ట్రాన్ని కాంగ్రెస్ దోచుకోని తింటే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రన్ని బిఆర్ఎస్ పదోళ్ళ సర్వనాశనం చేసిందని బిజేపి జాతీయ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఆరోపించారు. శనివవారం ఐతా కాంప్లెక్స్‌లో బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅధ్యక్షుడు రంగాకిరన్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. బిజేపి అభ్యర్థి గుజ్జులప్రేమేందర్‌రెడ్డిని ఎందుకు గెలిపించాలి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులను ఎందుకు ఓడించాలనే అంశాలను స్పష్టంగా పట్టభద్రులకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి నేరచరిత్ర, బిఆర్ఎస్ అభ్యర్థి అవకాశావాద రాజకీయం పై సుదీర్ఘంగ చర్చించారు. అరు నెలల క్రితం జరిగిన అసెంబ్లి ఎన్నికల్లోకాంగ్రెస్ ఇచ్చిన మోస పూరిత వాగ్ధానాలు ప్రజలు గుర్తించారన్నారు. ఇక పదేళ్ళ అధికారంలో ఉండి నిరుద్యోగులను అరిగోస పుచ్చుకున్న బిఆర్ఎస్ ఇప్పడు తమను గెలిపిస్తే ప్రజలకు న్యాయం చేస్తా అనటం హస్యస్పదమన్నారు. ఏది ఏమైన కేంద్రంలో సుపరిపాలన అందిస్తున్న బిజేపికి అభ్యర్థికిపట్టభద్రులు అవకాశాలం కలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజేపి నాయకులు వినోద్,సీతారామ్‌నాయక్, సుభాష్‌రెడ్డి, గోపి,హేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజమల్లు సేవలు వెలకట్టలేనివి



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త25:*
కాంగ్రెస్ పార్టీకి,ఐఎన్‌టీయుసీ సంఘానికి పట్టణ ప్రజలకు సీహెచ్ రాజమల్లు చేసిన సేవలు వెలకట్టలేనివని కాంగ్రెస్ నాయకులు కోనియాడారు. శనివారం అయన వర్థంతి సందర్భంగ ఐఎన్‌టీయుసీ కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగ అయన మున్సిపల్ చైర్మన్,కార్మిక సంఘం నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఉన్న సందర్భంలో అయన చేసినకార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ కార్యమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు డానియల్,నాయకులు,అనసుర్య,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## తీన్మాన్ మల్లన్నను గెలిపించండి : దండు

*వేంసూరు, మే 25, ప్రభాతవార్త:*
ఈనెల 27న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దండు ఆదినారాయణ పట్ట భద్రులకు పిలుపునిచ్చారు. శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ సత్తుపల్లిలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాలు బలపరుస్తున్న మల్లన్న ప్రశ్నించే గొంతుక అని, మల్లన్నను గెలిపించుకోవడం వల్ల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పన కోసం, సౌకర్యాల కల్పనకోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తారని, తీన్మార్ మల్లన్నను మెజార్టీ ఓట్లతో గెలిపించుకుందామని పట్ట భద్రులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదం ముంచుకొస్తున్న పట్టింపేది.?

- చెరువు మరమ్మత్తులపై నిర్లక్ష్యం వహిస్తున్న యంత్రాంగం -ఆందోళన చెందుతున్న రైతులు




దమ్మపేట, మే 25 (ప్రభాతవార్త): ప్రమాదం తీవ్ర స్థాయికి చేరితే గాని పట్టించుకోరా అంటూ దమ్మపేట పట్టణ వాసులు అధికార యంత్రాంగం తీరుపై మండిపడుతున్నారు. చెరువుకు గండి పడి నెలలు గడుస్తున్నా వాటి మరమ్మత్తులు ఊసే ఎత్తక పోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క చెదురు మదురు వర్షాలు పడుతుండటం, వానాకాలం సీజన్ ప్రారంభమై ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవుతున్న ఆయకట్టు రైతులు పంటలు వేయాలా వద్ద అన్న మీమాంసలో ఉన్నారు. వివరాళ్ళోకి వెళ్తే. మండల కేంద్రం దమ్మపేటలోని శివాలయం సమీపంలో గల పేరంటాల చెరువుకు మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీగా వరద నీరు చేరుకుంది. ఈక్రమంలో వరద ఉధృతికి చెరువుకు గండి పడటం, శివాలయం సమీపంలో రోడ్డు భారీగా కోతకు గురి కావడంతో పంటలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో నష్టపోయిన రోడ్లను, గండి పడిన చెరువును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, అధికారులు, ఎమ్మెల్యే జారె



ఆదినారాయణ, ఇతర అధికార యంత్రాంగం పర్యవేక్షించారు. వెంటనే సంబంధిత అధికారులకు మరమ్మత్తుల అంశంపై త్వరితగతిన పనులు చేపట్టాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలు కూడా జారీ చేశారు. కాని నేటి వరకూ కోతకు గురైన రోడ్డు గాని, చెరువుకు సంబంధించిన గండిని కాని మండల అధికారులు పూడ్చలేదు. దీంతో ఒకపక్క వర్షాలు పడుతుండటంతో చెరువులోకి నెమ్మదిగా వరద నీరు చేరుకుంటుంది. భారీ వర్షాలు పడితే ఆయకట్టు రైతుల పరిస్థితి ఏమిటని, కొట్టుకు పోయిన రోడ్డు పరిస్థితి ఏమిటని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద తీవ్రత అధికారక ముందే వీటికి మరమ్మత్తులు చేసి రైతులకు, స్థానిక ప్రజలకు భరోసా కల్పించాల్సిన అవసరం అధికార యంత్రాంగానికి ఎంతైనా ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతన్నలు ఒకపక్క సాగుకు సన్నద్ధం అవుతుండగా గండి మరమ్మత్తులకు నోచు కోక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే మరమ్మత్తులు చేయాలని దమ్మపేట ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## మృతుడి కుటుంబానికి ఆదివాసి నాయకుల ఆర్థిక సహాయం



దమ్మపేట,ఏజెన్సీ,మే,25,(ప్రభాతవార్త ; మండలంలోని గండుగులపల్లి గ్రామానికి చెందిన సోయం నాగేంద్రబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శనివారం జరిగిన దశదినకర్మలో ఆదివాసి నాయకులు సోయం వీరభద్రం పాల్గొని నాగబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం మృతుని కుటుంబానికి సోయం వీరభద్రం వారి వంశీయులు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సోయం చిన్నారి, జారె బుల్లియ్య, బాలరాజు, దేవరకొండ చెన్నారావు, వాడే వీరాస్వామి, కుంజా భరత్ కుమార్ పాల్గొన్నారు.

## ఎంపిటిసిని పరామర్శించిన కె.వి

దమ్మపేట,ఏజెన్సీ, మే,24,(ప్రభాతవార్త ;



ఇటీవల టూవిలర్‌పై వెళుతూ ప్రమాదానికి గురైన సంఘటనలో తీవ్ర గాయలై దిబ్బగూడెంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మల్కారం ఎంపిటిసి నాయుడు శ్రీనుని శనివారం ఆయన నివాసానికి మండల కాంగ్రెస్ నాయకులు కె.వి.సత్యనారాయణ వెళ్ళి పరామర్శించారు. నాయుడు శ్రీను ఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



దమ్మపేట, మే 25 (ప్రభాతవార్త): ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కలిసి ప్రచారం జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటి ఇంచార్జి కక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ ప్రారంభించిన సొసైటీ అధ్యక్షులు



దమ్మపేట, మే 25 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేట విశాల సహకార పరపతి సంఘంలో శనివారం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు చేతుల మీదుగా పలువురు రైతులకు వీటిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగులు 249 క్వింటాలు, జనుములు అందుబాటులో ఉంచగా ఇందులో జీలుగులు 30 కేజీల బస్తా రూ.1116లు, జనుములు 40 కేజీల బస్తా రూ.1448లకు అందజేస్తున్నామన్నారు. ఇందుకు గాను రైతులు తమ పరిధిలోని ఎఇఓ దగ్గరకు వెళ్ళి ఆధార్‌కార్డు, భూమి పాస్‌బుక్ జిరాక్స్‌లను సమర్పించి టోకెన్ తీసుకున్న తరువాత సొసైటీకి విత్తనాల కోసం రావాలని రైతులకు సూచించారు. హెక్టార్‌కి ఒక బస్తా మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు చిన్నశెట్టి యుగంధర్ పాల్గొన్నారు.

## ముబారక్ బాబాకు మాతృ వియోగం

అశ్వారావుపేట రూరల్, మే 25 (ప్రభాతవార్త):



తెలంగాణ ఉద్యమ నాయకుడు ముబారక్ బాబు మాతృమూర్తి షేక్ ఫాతిమా భేగం శనివారం అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలలో తుదిశ్వాస విడిచిన వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వైద్యశాలకు వెళ్ళి సహచర మిత్రుడు ముబారక్‌బాబును పరామర్శించారు. ఫాతిమాభేగం భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు.

## ఆశ్రమాలలో మౌలిక వసతుల కల్పన భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్



దమ్మపేట, మే 25 (ప్రభాతవార్త): ఆశ్రమ పాఠశాలలో విద్యాసంవత్సరం ఆరంభం నాటికి అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్‌జైన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తిస్థాయి మౌళిక వసతులు కల్పించడానికి కృషిచేయాలన్నారు. టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు, డార్మెటరీ గదులు పరిశీలించి అన్ని గదులలో సరిపడ ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లు, సరిపడ బెడ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిశుభ్రత, పచ్చదనంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ ఉదయ్‌భాస్కర్, ఎటిడిఓ చంద్రమోహన్, ఎఇ సుబ్బరాజు, హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జారె

దమ్మపేట, మే 25 (ప్రభాతవార్త):



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె శనివారం ఆదినారాయణ మండల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ సుధాపల్లి, మొండివర్రె, నాగుపల్లి, సరోజనాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో మల్లన్నకు 2వ క్రమ సంఖ్య దగ్గర 1వ నెంబర్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.




# స్టాక్ రిజిస్టర్ లో అప్డేట్ చేయాలి

**లైసెన్స్ కంపెనీల విత్తనాలు విక్రయించాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి**

*కారేపలి, మే 25, ప్రభాతవార్త :*

ఎరువుల డీలర్లు తప్పనిసరిగా స్టాఫ్ రిజిస్టర్ లో రోజువారి విక్రయ వివరాలను అప్డేట్ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతివ ఎం విజయ నిర్మల అన్నారు మండలంలోని పలు ఎరువులు దుకాణాల్లో శనివారం తనిఖీలు నిర్వహించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా లైసెన్సు కలిగిన కంపెనీల విత్తనాలు అమ్ముకోవాలన్నారు రైతులకు బిల్లులు ఇచ్చేటప్పుడు రైతు సంతకాలు తీసుకోవాలని పి వై ఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలని సూచించారు అలా చేయని యెడల అమ్మకపు నిలుపుదల ఉత్తరాలు జారీ చేస్తానని హెచ్చరించారు బిజి 3 విత్తనాలు



నిషేధం ఉన్నందున అటువంటి పత్తి విత్తనాలు అమ్మితే చట్టమైన చర్యలు ఉంటాయని విత్తన డీలర్లను హెచ్చరించారు. విత్తన చట్టం 1985 ప్రకారం దుకాణదారులు లైసెన్సో నమోదు చేసుకున్న ఎరువులను మాత్రమే విక్రయించాలన్నారు డీలరు తమ వద్ద ఉన్న ఎరువులను, వాటి ధరలను బోర్డు పైరాసి రైతులకు కనిపించేలా దుకాణాల్లో ఏర్పాటు చేయాలన్నారు పట్టిక బోర్డుపై చూపిన ఎరువులను అమ్మడానికి నిరాకరించినా, గరిష్ఠ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినా చట్టరీత్యా నేరమన్నారు ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు లేని, కల్తీ ఎరువులను విక్రయించ వద్దని సూచించారు. నిర్ధేశించిన కనిష్ఠ పోషకాల శాతాన్ని తెలియజేయకుండా విక్రయించరాదని నాణ్యత లోపించిన ఎరువులు, చిరిగిన, తేమ వచ్చిన బస్తాలుంటే వాటిపూ ఎర్రటి సిరాతో ఇంకు గుర్తు వేయాలన్నారు రైతులు కొరితే డీలరు ప్రతి బస్తాను తూకంవేసి ఇవ్వాలని రంగు, రూపు, స్వభావంలో తేడా ,తేమ ఉండి, గడ్డకట్టిన ఎరువుల్లో నాణ్యత లోపిస్తుందన్నారు ఎరువు గుళిక ప్రమాణం, ఆకారంలోనూ తేడాలుంటే కల్తీగా గుర్తించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోడు సమస్య పరిష్కరించాలని సాగుదారుల నిరసన

**ఎమ్మెల్యే చొరవతో నిరసన విరమణ**

*కారేపల్లి, మే 25,, ప్రభాతవార్త :*

ఎర్రబోడు మాణిక్యరం గ్రామాలకు సంబంధించిన పోడు సాగుదారలు కొత్తగా సాగుచేసిన పోడు భూమి వివాదం పరిష్కరించాలని కోరుతూ పది రోజులుగా మకాం వేశారు రైతులు శనివారం పోడు భూముల వద్ద రైతులు తమ నిరసనను తెలిపారు గత కొన్ని నెలలుగా ఈ సమస్య పరిష్కరించాలని అటవీ అధికారులతో మొరపెట్టుకున్న ఎవ్వరు పట్టించుకోవడం లేదని సాగు రైతులు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ సీజన్ ఆరంభ సమయంలో అటవీ అధికారులకు సాగు రైతులకు మధ్య వివాదం చోటు చేసుకుంది. ఈ విషయమై పలువురు కాంగ్రెస్ నేతలు వైరా ఎమ్మెల్యే అటవీ అధికారులతో రైతులతో మాట్లాడి ఈ వివాదం ఎన్నికల కోడ్



మెలిసిన తర్వాత పరిష్కరించే క్రమంలో కృషి చేస్తానని తెలపడంతో పోడు సాగు రైతులు తమ నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కిసాన్ కేత్ అధ్యక్షుడు కడియాల సుధాకర్, సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడగల సమర్ధుడు రాకేష్‌రెడ్డి

**మొదటి ప్రాధాన్యత**

**ఓటు వేసి గెలిపించండి....**

*కారేపల్లి, మే 25, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ అభ్యర్ధి ఏనుగుల రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణలు మండల కేంద్రంలో ఓటర్లను అభ్యర్థించారు. శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని దెలిపించాలని కోరుతూ... గ్రాడ్యుయేట్స్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ.... విద్యావంతుడు ప్రశ్నించే మనస్తత్వం కలిగిన రాకేష్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా శాసనమండలిలో ప్రజల గొంతు కనీ వినిపించే అవకాశం కల్పించిన వారమౌతామన్నారు. ప్రజా సమస్యలపై ఖచ్చితమైన వైఖరితో పోరాటం చేయగల సమర్ధుడు



రాకేష్‌రెడ్డి అని, ఏది మంచో... ఏది చెడో పూర్తి అవగాహన కలిగిన పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును రాకేష్‌రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# అసభ్యంగా ప్రవర్తించిన మల్లేష్‌పై చర్యలు తీసుకోవాలి...

**బాధితురాలి కుటుంబం డిమాండ్**

*కారేపల్లి, మే 25, ప్రభాతవార్త :*

ఒక కేసు విచారణకని మా ఇంటికి వచ్చి అస:భ్యంగా ప్రవర్తించిన డ్రైవర్ మల్లేష్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం మేకలతండాకు చెందిన బానోత్ వాణిస్వరి కారేపల్లి సీఐకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు మేకలతండాకు చెందిన బానోత్ రమేష్, రవిలతో పాటు బానోత్ రాజేష్‌లకు సంయుక్తంగా తీసుకున్న బ్యాంకులో గోల్డ్ లోను వివాదం నెలకొన్నది. ఈ విషయమై రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించేందుకు కారేపల్లి ఎస్సై మేకలతండా వెళ్ళాడు. డ్రైవర్



మల్లేష్‌ను పిలుచుకు రమ్మని బానోత్ రాజేష్ ఇంటికి వెళ్ళగా మల్లేష్ తన చెయ్యి పట్టుకొనివ అసభ్యంగా ప్రవర్తించారని బాధితురాలు సీఐకు ఫిర్యాదు చేశారు. సీఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. దీనికి సంబంధించి విచారణ నిర్వహించి అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# గ్రేట్ విజన్ అధ్యక్షులుగా తోటకూర శ్రీకాంత్

*వైరా, మే25,ప్రభాతవార్త:*



వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11గంటలకు ఎంకె.టవర్స్ నందు జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని నూతన 2024-2025 లయన్ స్టిక్ ఇయర్‌కు వైరా గ్రేట్ విజన్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా తోటకూర శ్రీకాంత్ వైస్ ప్రెసిడెంట్‌గా గంగవరపు కిషన్, కార్యదర్శి జాలా పుల్లారావు, కోశాధికారి వుయ్యూరు రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌టిసి లగడపాటి ప్రభాకర్‌రావు, యనమద్ది శ్రీను, రీజియన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి రూ.20వేలు ఆర్థిక సహాయం




*వైరా, మే25,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వైరా బోడేపూడి కాలనీకి చెందిన నిమ్మకాయల మానసకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సహాయం సుధాకర్, లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లయన్ వుంద్రు వరలక్ష్మి, శ్యామ్‌బాబు సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు చాలామంది పేషెంట్స్‌కు వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, రీజియన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, ముళ్ళపాటి సీతారాములు, సుధాకర్, యనమద్ది శ్రీను, రీజియన్ జాలా పుల్లారావు, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నని గెలిపించండి

*కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:*

ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.కామేపల్లి మండలం రుక్కితండా, బండిపాడు, రాయిగూడెం, కొండాయిగూడెం,పండితాపురంలో శనివారం ప్రచారం నిర్వహించి మల్లన్నను గెలిపించాలన్నారు.తీన్మార్ మల్లన్నను మండలికి పంపిస్తే నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలబడి సమస్యను పరిష్కార దిశగా అలోచించగల దిటైన నాయకత్వం కలిగిన నాయకుడు మన మల్లన్న అని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడిల పరిపాలనకు వ్యతిరేకంగా కెసిఆర్,కెటిఆర్‌లను ముచ్చమటలు పట్టించి గడి తలుపులు బద్దలు కొట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఎక్కుపెట్టిన నాయకుడు తీన్మార్ మల్లన్న అని అలాంటి నాయకత్వం కలిగిన నాయకుడని చట్టసభలకు పంపించి మన గొంతుకను వినిపించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో జాటోతు రామా,కొప్పుల వెంకటేశ్వర్లు,లాకావత రాములు, గుగులోతు రవి, ఒరుగంటి సైదులు, ఉబ్బని రాములు, సిహెచ్ వీరబాబు, పరిమిశెట్టి సాంబయ్య, బానోతు దేవ్ సింగ్,ఒరుగంటి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార హోరు

**- జనరల్ ఎన్నికలను తలపిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికలు -ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీ**





**సత్తుపల్లి, మే 25, ప్రభాతవార్త:** ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్ట భద్రుల ఎన్నికలు ఈనెల 27న జరుగుతుండటంతో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన పోటీలో ఉన్న అభ్యర్థులతోపాటు ఆయా పార్టీల ప్రముఖులు, మంత్రుల సైతం ప్రచారంలో పాలుపంచుకున్నారు. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతుంటంతో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, బీజీపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేంధర్‌రెడ్డిల గెలుపు కోసం ఆయా పార్టీల నేతలు ఇప్పటికే సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా తమ ప్రచారాలను ముమ్మరం చేసి శనివారంతో ప్రచారం ముగిశాయి. శాసన మండలి ఎన్నికలను అన్ని ప్రధాన పార్టీలవారు ప్రతిష్టా త్మకంగా తీసుకొని విజయం సాధించాలని పట్ట భద్రులైన ఓటర్లు ఉన్న గ్రామాల్లో ముమ్మరంగా తిరిగారు. ఈ ఎన్నికలకు ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో పట్ట భద్రులైన ఓటర్లను ప్రతి ఒక్కరిని కలిసి ఆయా పార్టీలు అధికారంలో చేసిన, చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు చేయబోయే అభివృద్ధి పనులు గల కరపత్రాలను, పోలింగ్ బ్యాలెట్‌లను ఇచ్చి వివరిస్తున్నారు. గ్రామాల్లో వీరి ఎన్నికల ప్రచారం చూస్తుంటే జనరల్ అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా కనిపిస్తుంది. ఈ ఎన్నికఖమ్మం, ,నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మొత్తం 12 జిల్లాల్లో కలిపి ఉండటంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారాలకు వెళ్లడానికి తక్కువ సమయం ఉండటం మూలంగా ఇదంతా నియోజకవర్గ ప్రధాన కేంద్రాల్లో ఆయా పార్టీల ముఖ్య నేతలు, మరియు అధికార పార్టీల మంత్రులతో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈసమావేశాలు అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీలు సైతం ఎవరికి వారు పోటా పోటీగా పట్ట భద్రుల ఆత్మీయ సమావేశాల పేరుతో నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయా పార్టీలవారు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునేలా ప్రచారాలు కొనసాగిం చారు.

**సత్తుపల్లిలో పోటా పోటీగా సమావేశాలు :**

ఎమ్మెల్సీ ఎన్నికల సమయం తక్కువగా ఉండటంతో నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి తీన్మాన్ మల్లన్న గెలుపు కోసం లక్ష్మీ ప్రసన్న, మాధురి పంక్షన్‌హాల్స్ లో పట్ట భద్రుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం లక్ష్మీ ప్రసన్న, ఎంఆర్ గార్డెన్స్‌లో పట్ట భద్రుల ఆత్మీయ సమావేశాలు పై పార్టీల వారు పోటా పోటీగా నిర్వహించారు. బీజేపీపార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రమేంధర్‌రెడ్డి గెలుపు కోసం ఆయా పార్టీల ప్రముఖులు గ్రామాల్లో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మాన్ మల్లన్న విజయం కోసం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డా. మట్టా దయానంద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ ఎంపి అభ్యర్థి ఆర్. రఘు రామిరెడ్డి తదితరులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అణతి కాలంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు అమలు చేస్తున్నామని మిగతా ఆరవ గ్యారెంటీ ఆగస్టులో అమలు చేస్తామని ఇందిరమ్మ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, వారు పట్ట భద్రులైన ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయం కోసం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులతో పాటు ప్రముఖులు హాజరై తమ పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పట్ట భద్రులైన ఓటర్లకు వివరించడం జరిగింది.

ఎన్నికల ముందు మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలని పట్ట భద్రులను వారు కోరారు. అలాగే బీజేపీ పార్టీతరుపున పోటీలో ఉన్న గుజ్జుల ప్రమేందర్‌రెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి నేరుళ్ల ఆంజనేయులు, ఆ పార్టీ పార్లమెంటరీ నాయకుడు నంబూరి రామ లింగేశ్వ రరావు మరియు పలువురు ప్రముఖుల ప్రధాని మోడీ ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరిస్తూ నిస్వార్థ సేవకుడు గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయిన ప్రమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆపార్టీ నేతలు కోరుతూ కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత మాటలు నమ్మవద్దని ఓటర్లను కోరుతున్నారు. ఇలా పై పార్టీలు, ప్రధాన నాయకులు ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో దూషణలో ప్రచారాలు ముమ్మరంగా సాగాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- సత్తుపల్లిలో పట్ట భద్రులు 17,345 మంది -22 పోలింగ్ బూత్‌లు - 100 మంది సిబ్బంది -ప్రభాతవార్తతో సహాయ రిటర్నింగ్ అధికారి రాజేందర్ గౌడ్**

**సత్తుపల్లి, మే 25, ప్రభాతవార్త:** ఈనెల 27న జరుగుతున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్ట భద్రుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేంధర్ గౌడ్ చెప్పారు. శనివారం ఆయన ఎన్నికల ఏర్పాట్లపై ప్రభాతవార్తకు వివరించారు. నియోజకవర్గంలో పట్ట భద్రులైన ఓటర్లు మొత్తం 17,345 కాగా, వీరిలో పురుషులు 10,888 మంది కాగా, మహిళా పట్ట భద్రులు 6408 మంది ఉన్నారని ఓటు హక్కు వినియోగించుకునేందుకు 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలు నియోజకవర్గంలో ఎలాగైతే ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందో అదే తరహాలో ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నిక లు కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో పట్ట భద్రులైన ఓటర్లు తక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టి పోలింగ్ బూత్‌లో నియోజకవర్గంలో 6మండలకేంద్రాల్లో 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్‌కు లైవ్ వెబ్‌కాస్ట్ ఏర్పాటు చేసి అక్కడ ఏం జరుగుతుందో క్షణాల్లో తెలుసుకునేందుకు సత్తుపల్లిలో రిమోట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ముగ్గురు తహసీల్దార్‌లను ఎన్నికల సెక్టార్ అధికారులుగా నియమించామని, ప్రతి పోలింగ్ బూత్‌కు పీవో, ఏపివోలతో పాటు నలుగురు లేదా ఐదుగురు సిబ్బంది ఉంటారని, పోలింగ్ 27తేదీ ఉదయం 8. గంటల నుండి సాయంత్రం 4. గంటల వరకు కొనసాగుతుందని రాజేందర్ గౌడ్ తెలిపారు.

**నియోజకవర్గంలో 22 పోలింగ్ కేంద్రాలు :**

ఈనెల 27న జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండల కేంద్రాల్లో 22 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్క సత్తుపల్లి మండల కేంద్రంలోనే 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీవో రాజేందర్‌గౌడ్ తెలిపారు. ఈ దిగువ తెలిపిన పోలింగ్ బూత్‌లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో బూత్ నెంబర్ 374లో 534 మంది ఓటర్లు, 375వ బూత్‌లో 552 మంది ఓటర్లు, 376వ బూత్‌లో 511 మంది ఓటర్లు, 377వ బూత్‌లో 430 మంది ఓటర్లు కాగా, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 6 బూత్‌లు ఏర్పాటు చేశారు. 378వ బూత్‌లో 490 ఓటర్లు, 379వ బూత్‌లో 394 మంది ఓటర్లు, 380వ బూత్‌లో 514 మంది ఓటర్లు, 381వ బూత్‌లో 425 మంది ఓటర్లు, 382వ బూత్‌లో 423 మంది ఓటర్లు, 383వ బూత్‌లో 415 మంది ఓటర్లను మరియు మండల కేంద్రమైన వేంసూరు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 390 వ బూత్‌లో 1229 మంది ఓటర్లు, 391వ బూత్‌లో 1083 మంది ఓటర్లు, పెనుబల్లి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 370వ బూత్‌లో 1260 మంది ఓటర్లు, 371వ బూత్‌లో 1244 ఓట్లు, తల్లాడ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 386వ బూత్‌లో 1221 మంది ఓటర్లు, 387వ బూత్‌లో 797 ఓటర్లు, 387/ 7 లో 756 మంది ఓటర్లు, ఏన్కూరు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 287 వ బూత్‌లో 860 మంది ఓటర్లు, 288 వ బూత్‌లో 813 మంది ఓటర్లు, కల్లూరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 289వ బూత్‌లో 942 మంది ఓటర్లు, 290వ బూత్‌లో 942 మంది ఓటర్లు, 291వ బూత్‌లో 945 మంది ఓటర్లు, 292వ బూత్‌లో 945 మంది ఓటర్లు చొప్పున పై పోలింగ్ కేంద్రాల్లో పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 83879 మంది ఓటర్లకు గాను పురుష పట్ట భద్రులు 50576 మంది, మహిళా పట్ట భద్రులు 33,119 మంది ఓటర్లు ఉన్నారు. వీరితో పాటు వికలాంగులైన ఓటర్లు 2036 మంది ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రాజేందర్ గౌడ్ చెప్పారు.






**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

**తల్లాడ, మే 25, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసిన తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమ ఖమ్మం జిల్లా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డి. రామకోటం రాజు అన్నారు. శనివారం తల్లాడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళిన మలి, తొలి దశ ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిందని, ఉద్యమకారులు ఆ రోజు ఎన్నో ఉద్యమాలు, హర్తావ్, మానవహారం, నిరహారదీక్షలు చేయడం వలన తెలంగాణ కల సాకారమైందన్నారు. ఆ రోజు ఉద్యమంలో పాల్గొన్న బొడ్డు వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, తొండపు రవికుమార్, చల్లా మంగయ్య, జయరాజు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు వెంటనే ఒక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

## రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి



**తల్లాడ, మే 25, ప్రభాతవార్త** మండల పరిధిలోని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ నందు వానా కాలం 2024కు సంబంధించి రాయితీ మీద పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ ఎండి. తాజుద్దీన్ మాట్లాడుతూ మండలానికి కావాల్సిన పచ్చిరొట్ట ఎరువులు, ప్రస్తుతం జీలుగులు 30 కేజీలు రూ. 1116/-లు, పిల్లి పెసర 20 కేజీలు రూ. 1084/- ధర ఉందని, కొనుగోలు చేయడానికి వచ్చినప్పుడు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఆర్. త్రివేణి, డి. నాగేశ్వరరావు, షేక్ నాగుల్‌మీరా, ఎం. నాగేశ్వరరావు, సొసైటి సీఈఓ రాకేష్, సొసైటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**తల్లాడ, మే 25, ప్రభాతవార్త** ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలో భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అత్యంత మెజార్టితో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో పట్టభద్రులైన ఓటర్లను కలిసి బిజేపి నాయకులు ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, శ్రీనివాస్ బాబు, ఎల్లంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికకు వివాహం కేసు నమోదు

*తల్లాడ, మే 25, ప్రభాతవార్త :*
మండలంలోని గోపాలపేట గ్రామంలో ఓ మైనర్ బాలికకు వివాహం జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు జరుపుతున్నారు. ఎస్ఐ కొండలరావు కథనం ప్రకారం గోపాలపేట గ్రామానికి చెందిన మొగిలి వెంకటేష్‌కు అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికతో వివాహం జరిగింది. ఈ విషయంపై ఐసిడిఎస్ సిబ్బంది శనివారం పోలీసులకుఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు అదేగ్రామానికి చెందిన దుగ్గరాలి నరసింహారావు, మంగ, మొగిలి శ్రీను, కృష్ణవేణి, వెంకటేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిఆర్‌యస్ అభ్యర్థి గెలుపునకు ప్రచారం



*కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:*
ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ప్రధానకార్యదర్శి కాట్రాల రాంబాబు, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, మంచాల వెంకన్న, చిప్పలపల్లి పుల్లయ్య, వినయ్ పాల్గొన్నారు

## 100రోజులు పనిచేసిన 150 కుటుంబాలు



*కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:*
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పని కల్పించడంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు పని కల్పించడంలో జాస్తిపల్లి పంచాయితీ రాష్ట్రంలోనే అగ్రస్దానంలో నిలిచింది. ఇప్పటికే 150 కుటుంబాలు 100రోజుల పనిని పూర్తి చేశాయి. దివ్యాంగులకు సైతం పని కల్పించడంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచించి. ఇక్కడ ముమ్మరంగా చెరువులలో, చెక్‌డ్యామ్‌లలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. అదే విధంగా భూగర్భజలాల పెంపుదలకై పంట కాల్వలు, కంధకాలు తీత పనులు కూడా కొనసాగుతున్నాయి. సుమారు 750మంది కూలీలు ఆయా పనులలో పాల్గొంటున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రెట్టింపు దశలో ఉపాధి పనులు చేయడం జరిగింది. కూలీలు వేసవిలో ఉపాధిని పొందుతూ.. జీవనాన్ని సాగిస్తున్నారు. ఇటీవల పీడీ సన్యాసయ్య, ఏపీడీ వెంకటపతిరాజు, డీఆర్డీఓ శిరీష, ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ లు డేవిడ్‌రాజ్, భాస్కర్‌లు పనులను పరిశీలించిసంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధి చూపించి పట్ల ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, సీనియర్ మేట్ రాయల వీరన్నను అభినందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, మేట్ రాయల వీరన్న,ల కృషి, పట్టుదల, ప్రత్యేక చొరవ ప్రశంసనీయమన్నారు.

## పచ్చదనం పెంపుదలకు మన నర్సరీ

*కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:*
పచ్చదనం పెంపుదలకు మన ఊరు మన నర్సరీలు ఎంతగానో దోహదపడుతున్నాయి. బాసిత్ నగర్, జగన్నాథ్ తండ పంచాయతీలలో నర్సరీలలో పూలు, పండ్లు, నీడను ఇచ్చే మొక్కలు ఆశాజనకంగా పెరుగుతున్నాయి. ఒక్కొక్క నర్సరీలో 5వేల మొక్కలపెంపకాన్ని చేపట్టారు. పంచాయతీ వారు వర్షాలు కురిసాక ఇంటింటికి మొక్కల పంపిణీ, రహదారులకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టనున్నారు. నర్సరీలలో నిమ్మ, దానిమ్మ, వేప, చింత, గానుగ, మామిడి తదితర మొక్కలను పెంచుతున్నారు. మొక్కల పెంపకం విషయమై ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ కృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అదే విధంగా బాసిత్ నగర్ చెరువులో పూడికతీత పనులు, చెక్‌డాంలో పూడికతీయుత పనులను నిర్వహిస్తున్నారు. దాదాపు 350 మంది కూలీలు పనులలో పాల్గొంటున్నారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి



*కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:*
బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని కామేపల్లితహశీల్దార్ సిహెచ్ సుధాకర్ కు శనివారం లిఖితపూర్వకంగా విన్నవించారు. స్థలం లేక ఆలయ నిర్మాణం జరగకపోవడంతో బంజారా గిరిజనులు అవస్థలు పడుతున్నారనిఈ నేపథ్యంలో స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి ఆంగోత్ రమేష్ సాధు నాయక్, భూక్య సీతారాములు, భూక్య సుమన్ నాయక్, అజ్మీరా భాస్కర్, అజ్మీర అర్జున్, భూక్యా శ్రీను నాయక్, పేరసాని సందీప్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

*కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:*



ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించిచట్టసభల్లోకి ప్రశ్నించే గొంతుకను పంపించాలని జడ్పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ శనివారం కోరారు. ప్రజా సమస్యలపై పోరాడే తీన్మార్ మల్లన్న కి ఓట్లు వేయాలని పట్టభద్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే వారిని చట్టసభలకు పంపించడం ద్వారా రాబోయే తరానికి విలువైన సందేశం ఇవ్వాలని ఆయన కోరారు.

## విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి



*కామేపల్లి, మే 25 ప్రభాతవార్త:*
విత్తనాల కొనుగోలులో రైతులు తగిన జాగ్రత్తలను పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.విజయ నిర్మల, ఏడిఏ ఏ.శ్రీనివాసరావు, ఏవో బి.తారాదేవి కోరారు. కామేపల్లి, తాళ్లగూడెం, నెమలిపురి, కెప్టెన్ బంజర, పొన్నెకల్లు, జగన్నాథతండ, టేకులతండ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు అవగా హన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. రైతులకు విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగాలు, వరిలో నేరుగా విత్తుకునే విధానంపై పలు సూచనలు చేశారు. నకిలీ విత్తనాల అప్రమత్తంగా ఉండాలని వినూత్న రీతిలో చేపట్టిన ఆటో క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు నకిలీ విత్తనాలను కొని రైతులు మోసపోవద్దని తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం వారిచే లైసెన్స్ జారీ చేయబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదులు తీసుకోవాలని అవగాహన కల్పించారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు తయారీ తేదీ, ముగింపు తేదీ, లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బుకింగ్ ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని, మిరప విత్తనాల లో వైరస్ ను తట్టుకునే రకాలు మూడు సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బిటి 3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్దని, అలాంటి సాగు చేయడం నేరం అని అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు జి.ఉష, షేక్ మున్నీ, బానోత్ జగదీశ్వర్, బి. మహేష్, కిన్నెర ప్రతిభ, బి.శ్రీకన్య రైతులు నల్లమోతు రవి, సిఐవోగాదే నాగయ్య, పెద్ద బుచ్చయ్య, చిన్న బుచ్చయ్య, అంగడాల వెంకటేశ్వర్లు, కంపసాటి సురేష్, సైదులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మజ్జిగ పంపిణీ చేసిన భక్తరామదాసు సొసైటీ సభ్యులు



*నేలకొండపల్లి, మే 25 ప్రభాతవార్త:*
వేసవి దాహార్తిని తీర్చేందుకు గాను భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి లోని ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్ దగ్గర ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రం నందు ప్రజలకు మజ్జిగ పంపిణీని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్నలింగస్వామి పంపిణీ చేసారు. ఈ మజ్జిగ పంపిణీని రాజేశ్వరపురం గ్రామంకు చెందిన ఆకుతోట ఉమాంతక్ష్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని మజ్జిగను దాతగా వ్యవహరించారారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి దండా రవీంద్రబాబు, ప్రతినిధులు అక్కినేని నాగేశ్వరావు, ఆకుతోట మురళీ, అర్వపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొనా న్నరు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి



*కామేపల్లి, ప్రభాతవార్త:*
నిరంతరం నిరుద్యోగుల కోసం అహర్నిశలు శ్రమించే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ సుజాత మంగీలాల్ అన్నారు. శుక్రవారం కామేపల్లిలో రాంరెడ్డి వెంకటరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్టభద్రులకు తీరని ద్రోహం చేశాయని, గడిచిన పదేళ్ల కాలంలో బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని చెప్పిన బీజేపీ, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమవేశంలో మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారయణ, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపీరెడ్డి, మాజీ ఎంపిటిసి దొడ్డిగర్ల సుందరం, దేవెండ్ల నాగేశ్వరరావు, రెడబోతు సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు రాయల లక్ష్మయ్య, అజ్మీర లక్ష్మణ్, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్, యువజన కాంగ్రెస్ నాయకులు గండు సాగర్, మోసం యుగేందర్, గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

**-ఇద్దరు మావోయిస్టులు మృతి**

**చర్ల ప్రభాతవార్త:**
ఛత్తీస్‌ఘఢ్‌లోని బీజాపూర్ జిల్లా మిర్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జప్పెమార్క కమ్‌కనార్ అడవుల్లో శనివారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. కాల్పుల అనంతరం ఘటనా ప్రాంతంలో మావోలకు చెందిన ఆయుధాలు వైర్‌లెస్ సెట్‌లు యూనిఫాంలు మందులు నిషేధిత మావోయిస్టు సంస్థకు చెందిన ప్రచార సామాగ్రి సాహిత్యం, ఇతర రోజువారీ వినియోగ సామాగ్రిని సంఘటనా స్థలంలో భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. జప్పెమార్క కమ్కనార్ అడవిలో వెస్ట్ బస్తర్ డివిజన్ సప్లయ్ టీమ్ ఇంచార్జి పండారు భైరంఘడ్ ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమాండర్ జోగా, మరో ఏసీఎం సోను, పది పదిహేను మంది సాయుధ మావోయిస్టులు ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం మేరకు బీజాపూర్ డిఆర్జి బలగాలు లసెర్చ్ ఆపరేషన్ చెప్పట్టగా మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి ఈ ఎదురుకాల్పులు జరిగాయి.

## ఇంటర్, పదోతరగతి ఫలితాల్లో మెరిట్ సాధించిన పోలీసుల పిల్లలు

**- అభినందించి సత్కరించిన ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మే 25 – ప్రభాతవార్త:**
ఇంటర్మీడియట్, పదో తరగతి ఫలితాల్లో పోలీసు సిబ్బంది పిల్లలు మెరిట్ సాధించారు. శనివారం పట్టణంలోని స్థానిక ఐఎంఏ హాల్‌లో జిల్లా ఇంటర్మీడియట్, పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన పోలీసు సిబ్బంది, వారి పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పిల్లలు 35 మంది విద్యార్థిని, విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులను అభ్యసించి మంచి ర్యాంకులను సాధించి తమ తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకువాలని అన్నారు. పోలీసు శాఖలో అహర్నిశలు ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్న తమ తల్లీదండ్రుల కలలను సాకారం చేయాలని తెలిపారు. జీవితంలో నీతి నిజాయితీ పట్టుదలతో సాధిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని అనానరు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే దశలోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ దశలో కష్టపడి చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకోవాలని అనర్నారు. తల్లిదండ్రులు




గర్వపడేలా నడుచుకోవాలని సూచించారు. పోలీసు కుటుంబం నుంచి వచ్చిన తాను కూడా తన తల్లిదండ్రుల కష్టం, కృషి వల్లనే కష్టపడి చదివానని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరే వరకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెరిట్ సాధించి పోలీసు కుటుంబాల పిల్లలకు, తల్లిదండ్రుల సమక్షంలో ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎంటీవో సుధాకర్, ఆర్ఐ హోం గార్డ్స్ నరసింహారావు, ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ ప్రియాంక అలా

**కొత్తగూడెం కలెక్టరేట్, మే25 – ప్రభాతవార్త:**
ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ఈనెల 27న ఉదయం 8 నుంచి 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును విని యోగించుకోవాలని పిలు పునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు వారి ఓటుహక్కును వినియో గించుకునేలా పోలింగ్ రోజున స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేస్తు ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ప్రవేటు సంస్థలు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు వారి ఓటుహక్కును వినియోగించుకునేలా ఆయా సంస్థలు పనివేళలను సవరించి, వెలుసుబాటును కల్పించి పూర్తిగా సహకరించాలని తెలిపారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు**

**ఖమ్మం, మే 25, ప్రభాతవార్త:**



శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల కోసం స్థానిక ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ తనిఖీ చేశారు. రూట్లవారిగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఏర్పాటు చేసిన టేబుళ్లు, టేబుళ్లపై పోలింగ్ కేంద్రాల సంఖ్య, పోలింగ్ సిబ్బందికి చేపట్టాల్సిన వసతుల గురించి అధికారులకు సూచనలు చేశారు. రూట్ అధికారులు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయమే వచ్చేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది, పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లుటకు బస్సులు, జిపిఎస్ ట్రాక్ సిస్టంతో సిద్ధం చేసి సమయానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కార్యచరణ చేయాలన్నారు. జంబో బాక్సులకు క్లాత్ కవర్‌లు సిద్ధం చేయాలన్నారు. జంబో బాక్సులు, పోలింగ్ సామాగ్రి రవాణాకై హమాలీల ఏర్పాటు చేయాలన్నారు. సెక్టార్ అధికారుల వాహనాలు జిపిఎస్ సిస్టంతో సిద్ధం చేయాలన్నారు. బ్యాలెట్ బాక్సుల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలింగ్ పిదప ఎన్నికల సామాగ్రి చేరే వరకు భద్రతకు ఎస్ఆర్అ ండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూంను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సుల రవాణాకు భద్రతా పరంగా పకడ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. వర్ష సూచన దృష్ట్యా సమస్య లు తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద న్‌కుమార్, జెడ్పి సిఈవో వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఆర్డీవోలు గణేష్,రాజేందర్, ఆర్డీవో ఆఫ్రీన్ సిద్ధిఖీ, జీఎం ఇండస్ట్రీస్ అజయ్‌కుమార్, డిఇఓ సోమశేఖరశర్మ, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎసిపిలు రమణమూర్తి, శ్రీనివాసులు, డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్ పాల్గొన్నారు.



## ప్రభుత్వంతో పోరాడే గొంతుకను గెలిపించాలి

**మణుగూరు పట్టభద్రుల సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు ఈటల రాజేందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 25 ః**
నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శనివారం మణుగూరు స్నేహా గార్డెన్ నందు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. కొందరు సాధ్యంకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు ఫోర్ పర్సెంట్ డీఏ ఉద్యోగ క్యాలెండర్ కోసం ప్రభుత్వంతో పోరాడే గొంతుక పట్టభద్రులు లోతుగా అలోచన చేసి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ ఎంపీ ఆజ్మీర సీతారాం నాయక్‌చ, తాండ్ర వినోద్‌రావు, రంగా కిరణ్, జంపన సీతారామరాజు, పున్నం భిక్షపతి, లింగపల్లి రమేష్, కుంజా రామకృష్ణ, మధు, చిర్రా సరస్వతి, ముత్యాల వెంకటేశ్వర్లు, బీర రమేష్, ఈసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు

**నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు**

**రెస్టారెంట్లు, బార్లు మూసివేయాలి**

**రెండు రోజుల పాటు డ్రైడ్రేగా అమలు**

**కమీషనర్ సునీల్ దత్**

**క్రైం ఖమ్మం, మే 25,ప్రభాతవార్త:**
తెలంగాణ శాసన మండలి పట్టభద్రుల స్థానానికి ఈ నెల 27వ తేదిన జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు ఖమ్మం కమీషనరేట్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన



పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన భద్రతా చర్యలకు సర్వం సిద్ధం చేశారు. పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్న దృష్ట్యా ఎక్కడా కూడా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నిబంధనలు పురస్కరించుకొని పక్క నిఘాతో పకడ్బందీ చర్యలు ఉంటాయని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల స్థానానికి జరిగే ఎన్నికల పోలింగ్ రోజున నియమితులైన పోలీస్ అధికారులు సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందన్నారు. మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా జరిగే పోలింగ్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈ నెల 25వ తేది సాయంత్రం 4గంటల నుండి 27వ తేది సాయంత్రం 4గంటల వరకు కమీషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు మూసివేయాలన్నారు. రెస్టారెంట్లు, వైన్‌షాపులు, బార్లు ఎట్టి పరిస్థితుల్లో తీసి ఉంచరాదని పోలీస్ ఆదేశాలు నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

## 359కేజీల గంజాయి పట్టివేత

**అశ్వారావుపేట రూరల్, మే 25 ప్రభాతవార్త:**
సినీ ఫక్కీలో భారీగా గంజాయి తరలిస్తుండగా స్థానిక పోలీస్‌లు శనివారం పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లోని పోలీస్‌లు వాహన తనిఖీలు చేస్తుండగా పనసకాయ లోడుతో వెళ్తున్న వాహనం అనుమానంగా ఉండటంతో పోలీస్‌లు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈక్రమంలో సినిమా స్టైల్‌లో పనస కాయల కింద గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. పనసకాయల కింద బ్రౌన్ కలర్ టేపుతో చుట్టబడిన ప్యాకెట్‌లను గుర్తించారు. వాటిని బయటకు వెలికి తీసి



పరిశీలించి 165 నిషేదిత గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటిని తరలిస్తున్న విక్రమ్ సింగ్, శైలేందర్ సింగ్ అనే ఇద్దరు వ్యక్తులకు డబ్బులు, బొలోరో వాహనం ఇచ్చి అల్లూరిసీతారామరాజు జిల్లాలో గంజాయి కొని తీసుకురమ్మన్నారు. అక్కడ గంజాయి కొని పనస కాయల మధ్యలో లోడ్ చేసుకొని తీసుకొస్తూ మార్గమధ్యలో రాజమండ్రి వద్ద చింతమన్ సంతోష్ సింగ్, రామ్ పూరి గోపి సింగ్ అను ఇద్దరు ఎక్కి హైదరాబాద్‌కు జంగారెడ్డి గూడెం నుండి అశ్వారావుపేట మీదుగా వెళ్తుండగా పోలీస్‌లు పట్టుకోవడం జరిడగింది. ఇట్టి గంజాయిని హైదరాబాద్‌లో ఆదిత్య సింగ్, మహేందర్ సింగ్ అను వ్యక్తులకు అమ్మడానికి తీసుకువెళ్తున్నట్లు విచారణలో తేలింది. మొత్తం గంజాయి 359 కేజీలు సీజ్ చేయగా వీటి విలువ రూ.89,83,000లు ఉంటుందని పోలీస్‌లు తెలిపారు. బొలోరో వాహనాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.